# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం


కాకినాడ | సంపుటి:01 | సంచిక:96 | బుధవారం | ఏప్రిల్ 23, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# గుబులు పుట్టిస్తున్న రెడ్ బుక్



2 ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

-తలా పాపం తిలా పిరికెడు...
-వైసీపీ జమానావారికి తప్పని జైలు జీవితం...
-వ్యూహాత్మక రచన లో లోకేష్
-రెడ్ బుక్ తో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్...
-పీఎస్ ఆర్ అరెస్ట్ ఐపీఎస్ లకు మాయని మచ్చ అవుతుందా...
-ఇవి చట్టానికి సంకెళ్లేనా..?
-నాలుగో సింహం నవ్వుల పాలైనట్లేగా...
-రాజకీయ చట్రం లో పావులుగా మారితే ...
-ఐపీఎస్ లంటే ఇక గౌరవం లేనట్లేనా ..
-దేశం సిగ్గుపడాల...గర్వపడాల..
-కాదంబరి తో ఖాకీలకు చుక్కలు మొదలైనట్లేగా..
-ఐజి డీఐజీ డీజీ లే అల్లరి పాలు అవుతుంటే...
-ఇంకెక్కడి పోలీస్...ఇంకెక్కడి ప్రజానీకం...
-ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ కు పరాకాష్ట కాదా...
-ఓ పోలీసన్న మీ జీవితగమ్య మేమిటన్న...
-మీ వ్యవస్థ కే కళంకితం తెచ్చారు గా అన్నలు ...
-ఈ సమాజానికి చీకటి రోజులు వచ్చినట్లే...
-మీ స్వామి భక్తి పాడుగాను
-అధికారం ఆశాస్వితం... మీరు శాస్వితమన్నది మరిచితిరే....
-మంచి చెడు దేవుడికెఱుక
-మీ మచ్చ తీసిపోనిది గా..
-న్యాయమా నీవెక్కడున్నావ్..
-ఇది అంతం కాదు...
ఆరంభమే ...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నికలు రాజకీయ,అధికార వ్యవస్థ లతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయల పాలనను గుర్తు తెచుకుంటారని స్వాతంత్ర్య ము రాక మునుపే చక్రవర్తి రాజగో పాలాచారి నొక్కి ఒక్కాణించి యున్నాడు.

మిగతా 2లో

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల..మెరిసిన తెలుగు తేజాలు




2

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ (UPSC) నిర్వహించిన సివిల్స్ 2024 తుది ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ మేరకు ఫలితాలను UPSC మంగళవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఇందులో శక్తి దూబేకు మొదటి ర్యాంకు లభించింది. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు.

## బాబా రామ్‌దేవ్ పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం



2

యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో షర్బత్ జిహాద్ నడుస్తోందన్న రాందేవ్ వ్యాఖ్యలపై ఢిల్లీ కోర్టు మండిపడింది. బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై హమ్‌దర్ద్ సంస్థ పిటిషన్ వేయడంతో కోర్టులో విచారణ జరిగింది. రాందేవ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించింది.

## జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై ఉగ్రదాడి - ముగ్గురు మృతి



2

జమ్ముకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం వల్ల ముగ్గురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు.

## లిక్కర్ స్కామ్‌లో నా పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిది: విజయసాయిరెడ్డి



2

# ఏపీని దోచుకుంటున్నారు... ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయి



## వైసీపీ పీఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని జగన్ విమర్శించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు.

రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారద ర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తు న్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యం గా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా పక్కనపెట్టారని, రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు.

మిగతా 2లో

# హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం



## పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

ప్రజాభుమి ప్రతినిధి,హైదరాబాద్:

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.

మిగతా 2లో

# నియోజకవర్గాలలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి



-వేసవికి త్రాగునీటి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలు మరింతగా పెంచాలి
-సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలి
-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్
-ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ లు ఎమ్మెల్యే లు తో కలిసి జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, ఉచిత సరఫరా, వేసవిలో త్రాగునీటి సరఫరా, తదితర అంశాలపై అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో నిర్మాణ పనులకు అనుకూలం కావున జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణం, సిసి రోడ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పలు

మిగతా 2లో



ప్రజాభూమి

## జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై ఉగ్రదాడి - ముగ్గురు మృతి

శ్రీనగర్:జమ్ముకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం వల్ల ముగ్గురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు. కాల్పుల నేపథ్యంలో భద్రతా దళాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నాయి. గాయపడ్డ వారిలో ఒకరిని ఉగ్రవాదులు తలలో కాల్చినట్లు తెలుస్తోంది. కాల్పులు జరిగిన ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది.మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గామ్‌లోని బైసరన్ ప్రాంతానికి ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ముష్కరులు అతి సమీపం నుంచి పర్యాటకులపై కాల్పులకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలిసిందని చెప్పారు. గాయపడ్డ వారిలో కొందరిని గుర్రాల ద్వారా కిందకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సహాయక చర్యల కోసం ఓ హెలికాప్టర్‌ను రంగంలోకి దించారు. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉందన్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కశ్మీర్‌లో కొంత కాలంగా పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఈ కాల్పులు జరుగుతున్నాయి.

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల..

## మెరిసిన తెలుగు తేజాలు

న్యూఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏడాది ఫిబ్రవరిలో యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపీఎస్సీ సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఓబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరీలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు.

### సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి సత్తా చాటిన విద్యార్థుల్లో ఇ.సాయి శివాని 11వ ర్యాంకు సాధించారు. బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68 ర్యాంకులతో అదరగొట్టి టాప్ 100లో చోటు దక్కించుకున్నారు. ఎన్.చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్.శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకృష్ణసాయి 190, పోతురాజు హరిప్రసాద్‌కు 255వ ర్యాంకులు వచ్చాయి.

### టాప్ 10 ర్యాంకర్లు వీరే

శక్తి దుబే, హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా, ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠి.

## బాబా రామ్‌దేవ్ పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ:షర్బత్ జిహాద్ అంటూ యోగా గురువు రాందేవ్ బాబా చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది కోర్టు అంతర్మాత్మను షాక్‌కు గురి చేసిందని, ఇలాంటి వ్యాఖ్యలు ఎంత మాత్రం సమర్థనీయం కాదని న్యాయస్థానం పేర్కొంది. రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి ఫుడ్స్ లిమిటెడ్‌కు వ్యతిరేకంగా హమ్‌దార్ద్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

వివరాల్లోకి వెళితే... కొన్నిరోజుల క్రితం బాబా రామ్‌దేవ్... హమ్‌దర్ద్ షర్బత్ గురించి పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానిని కోనుగోలు చేయడం ద్వారా వచ్చే లాభాలను ఆ సంస్థ మరో వేరొక వర్గానికి చెందిన నిర్మాణాలను చేపట్టేందుకు ఉపయోగిస్తుందని ఆరోపించారు. అదే ఈ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే గురుకులాలను నిర్మించవచ్చు, పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చు అని ఆయన అన్నారు. రామ్‌దేవ్ బాబా మాట్లాడిన వీడియో వివాదాస్పదమైంది. ఈ క్రమంలో హమ్‌దర్ద్ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తక్షణమే సోషల్ మీడియా నుంచి ఆ వీడియోను తొలగించేలా ఆదేశించాలని తెలిపింది. హమ్‌దర్ద్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఇది ఆ సంస్థ ఉత్పత్తిని అగౌరవపరచడం కంటే తీవ్రమైందని, అవి ద్వేషపూరిత వ్యాఖ్యల కిందికే వస్తాయని వాదించారు. దీనిపై స్పందించిన కోర్టు... "బాబా రామ్‌దేవ్ వ్యాఖ్యలు కోర్టు అంతరాత్మను షాక్‌కు గురి చేశాయి. ఇలాంటి వ్యాఖ్యలు ఎంతమాత్రం సమర్థనీయం కాదు" అని పేర్కొంది.

## నియోజకవర్గాలలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి

నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు నియోజకవర్గాలలో ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రస్తుత వేసవి , రానున్న వర్షాకాలంలో ఇసుక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ స్టాక్ పాయింట్ లో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటుచేయడం, మరమ్మత్తులకు గురైన బోర్లకు మరమ్మత్తులు చేయించాలన్నారు. త్రాగునీటి సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపుకునేందుకు గాను కాలువలను కట్టే సమయాన్ని ఈనెల 25వ తేదీ వరకు పొడిగించామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కోటి 20 లక్షల పనిదినాలు లక్ష్యానికి గాను, ఇంతవరకు కోటి 60 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలను వారంలోగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేసవి సమయంలో త్రాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి, సగటు తలసరి ఆదాయం లో జిల్లాను రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నా రు.రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో పేదల గృహ నిర్మాణాలు, వ్యక్తిగత గృహ నిర్మాణాల పునాదులు పూడిక అవసరాలకు మట్టిని తీసుకునేందుకు అనుమతించాలన్నారు. వాణిజ్య అవసరాలకు తీసుకునే మట్టి తవ్వకాలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ప్రభుత్వ నిర్మాణ పనులకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రావెల్ వంటి క్వారీల నిర్వహణ పొంది ఇంకా తవ్వకం పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల కు నోటీసులు అందించి, లీజ్ లైసెన్స్ లు రద్దు చేసి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని గనులు శాఖ అధికారులకు మంత్రి సూచించారు. గ్రామాలలో పశువులకు కమ్యూనిటీ పశు షెడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మామిడి రైతులకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ పి కెనాల్ లో ఆక్రమణలు, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పోలవరం కుడిప్రధాన కాలువ ద్వారా నుండి మీర్జాపురం, సగ్గూరు, కొమ్మూరు రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మంజూరైన మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులను త్వరితగతిన చేపట్టి, కూలీలకు మరిన్ని పనిదినాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వాస్తవ రూపం తీసుకువస్తుందని, ఇప్పటికే అనేక పారిశ్రామిక సంస్థలు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు. దినపత్రికలలో పలు శాఖలపై ప్రచురించబడే ప్రతికూల వార్తాంశాల కారణంగా ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినకుండా సంబంధిత వార్తాంశాలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి వివరణలను పంపాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో శివారు ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పరిష్కరించాలని కోరారు.దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 2019 లో గ్రామంలో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి సంబందించిన బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ మంత్రివర్గంలో చర్చించి బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మాట్లాడుతూ పేదల ఇళ్లకు సంబంధించి పునాదులు పూడిక అవసరాలకు మట్టిని తీసుకునేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుబులు పుట్టిస్తున్న రెడ్ బుక్

మొదటిపేజీ తరువాయి

సరిగా ప్రస్తుత పరిస్థితి చూస్తే ఇక రాబోవు కాలం లో పూర్వపు పరిస్థితిని ప్రజలు గుర్తుచేసుకుని మనోవేదనకు గురికాక తప్పదేమో అన్న ప్రమాదం లేకపోలేదు. కారణం ప్రజాస్వామ్య వ్యవస్థ కు పాడు రోజులు వచ్చి పడుతు న్నయెమో అన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. ఇలా ఎందుకు అనేపరిస్థితి ఏర్పడిందా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం కావచ్చు..ఏమిటా పరిస్థితి అంటే...ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలున్నాయి అందులో మొదటిది లెజిస్లేటివ్, రెండవది ఎగ్జిక్యూటివ్ మూడవది జుడీషియారీ.ఈ మూడు రాజ్యాంగ బద్ధమైన మూడు స్తంభాలు.మొదటిది శాసనసభ ( పార్లమెంట్ యొక్క ఉభయ సభలు, అలాగే రాష్ట్ర స్థాయిలో అసెంబ్లీ, కౌన్సిల్ )రెండోవది సర్కారు వారి వివిధ అధికార విభాగాలు (ఆయా శాఖ మంత్రులతో కలుపుకొని) .మూడోది న్యాయ వ్యవస్థ. నాలుగో స్తంభం జర్నలిజం.అంటే నిర్భయంగా సత్య అసత్యాలని బట్టబయలు చేయగలిగే జర్నలిజం వ్యవస్థఈ నాలుగు స్తంభాలలో ఒక న్యాయవ్యవస్థ మినహాయిస్తే మిగిలిన మూడు వ్యవస్థలు కూడా నిత్యం ప్రజాక్షేత్రం లో నిద్ర లేచింది మొదలు నిద్ర పోయే వరకు నిరంతరం ఏదో ఒక రకంగా ప్రజలతో మమేకమై ఉండాల్సిందే. ఈ మూడు వ్యవస్థలు గాడి తప్పినప్పుడే న్యాయ వ్యవస్థను ఆశ్రయించాల్సి వస్తుంది. అక్కడే వెలువడే నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉండి తీరుతుంది. ఇది సాధారణంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో జరిగే తీరు. కానీ ప్రతిదీ కూడా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తేకానీ న్యాయం దొరకని పరిస్థితి ఉంది. పలుకుబడి ఉన్నోడికి తప్ప పేదలకు న్యాయం అన్నది అందని ద్రాక్షలా గా తయారు అయ్యింది. ఇలా ఎందుకు అంటే ఈ రోజు జరుగుతున్న పరిణామాలు ఆ విదంగా ఉన్నాయి.దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విదంగా ఒక నవ్యాంధ్రప్రదేశ్ లోనే పోలీస్ వ్యవస్థ అవినీతి మరక అంటించుకుని అభాసు పాలవతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఐపీఎస్ అంటే ఇంతలా దిగజారి పోతారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక సాధారణ పోలీస్ ఏదయినా తప్పు చేసి సమాజంలో దోషిగా ఉండచ్చు. అకుంఠిత దీక్ష,కఠోర శ్రమ అలుపెరుగని పోరాటం తో దేశంలో నే పేరున్న వరుసలో ఉండే ఐపీఎస్ లు ఇలా రాజకీయ వికృత క్రీడలో పావులుగా మారుతున్నారనే ప్రచారం జరగడం అసాధారణ విషయం కాదు.ఐపీఎస్ లు ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నారు...ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు.కానీ ఇలా పరువు తక్కువ పనులు చేసారనే అపవాదు మూటగట్టుకోలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షోభాలు చవి చూసిన సందర్భాలు ఉన్నాయి.అనునిత్యం ఫ్యాక్షన్ తో రగిలి పోయి ఎక్కడ ఎప్పుడు ఏ తుపాకీ పేలుతుందో ఎక్కడ ఏబాంబ్ లు పేలతాయో ఎక్కడ ఎవరి తల తెగి పడుతుందో తెలియని వైచిత్రి లో కూడా ఐపీఎస్ లు ఎంతో సమర్థవంతంగా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. పీడితప్రజల కోసం నక్షలిజం ఉధృతం గా ఉన్న రోజుల్లో ఎక్కడ ఏ మైన్స్ పేలి ఎంత మంది ప్రాణాలు గాలిలో కలిసి పోతాయో తెలిసి కూడా ఐపీఎస్ లు దీటుగా ఎదుర్కొని అన్నిటికీ జవాబు ఇచ్చే స్థాయి నుంచి ఆడవారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుంచి, స్థాయికి మించి ప్రవర్తించి తప్పులు చేసారని ఒక డిజిపి స్థాయి అధికారి అయిన పీఎస్ ఆర్ ఆంజనేయులు అరెస్ట్ కావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదొక మాయని మచ్చ .తప్పు చేసారా లేదా అన్నది తరువాత సంఘతి ఇప్పుడు సమాజంలో తప్పుడు అధికారులు గా ముద్ర వేసుకుని ఉంటే పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠ దిగజారి పోతుంది. ముంబయ్ నటి కాదంబరి జైత్వాని కథలో మొదలైన ఐపీఎస్ ల అరెస్ట్ ల పర్వం నాటి ఎంపి నేటి ఉప సభాపతి కేసులో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఈ సంకెల్లు చట్టానికేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏ వ్యవస్థ తప్పు దారిలో నడిచిన అమ్మో సంకెళ్లు తప్పవని భయపడే సమాజం ఆ సంకెళ్ళ కే బేడీలు పడే దుస్థితి దాపురించడం అంటే ఇంత కన్నా దుర్మార్గపు పనులు ఉన్నాయా అని అనుమానం కలుగుతోంది. ఏ రోజు ఏ ఐపీఎస్ పై ఆరోపణలు వస్తాయో ఎవరు కటకటాలు లేక్కిస్తారో తెలియని అయోమయ స్థితిలో ఐపీఎస్ లు ఉన్నారని ఆలోచన చేస్తేనే దేశం సిగ్గు పడాలా లేదా అన్నది ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్వామి భక్తి రాజకీయ పార్టీలు వేసే ముష్టి పదవుల పందేరం లో పావులుగా మారి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐపిఎస్ తమ పరువు పోయే పరిస్థితికి దిగజారి పోయేలా ప్రవర్తించార నే ప్రచారం జరుగుతుంటే పరువుకే పరువు పోలేదా అన్న ప్రచారం జరుగుతోంది.గత ప్రభుత్వ విధానాలపై యువగలం లో రెడ్ బుక్ రెడీ గా ఉందని పదే పదే చెప్పిన యువనేత భావి ముఖ్యమంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ లో ఒక్కొక్కటిగా పేజీ తిరగేస్తుంటే ఎవరికి ముప్పు తిప్పలు వచ్చి పడతాయో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక ఐపీఎస్ కావాలంటే ఎంతటి కష్టమో ఆ ఐపీఎస్ కు ఈ సమాజంలో ఉన్న పరువు ప్రతిష్ట ఎంత గొప్పదో తెలిసిందే. పాప పుణ్యాలు దేవుడి కెరుక నేడు ప్రజల దృష్టిలో ఇలా పరువు దిగజార్చు కునే పరిస్థితి రావడం ,ఐపీఎస్ లపై పడ్డ మచ్చ చెరిగి పోని విదంగా పరిస్థితి తయారవ్వడం అనేది యావత్ భారతావని జీర్ణించుకోలేనిది. ఎందుకిలా ఈ పరిస్థితి కి ఐపీఎస్ లు దిగజారి పోయారా లేక డిగాజార్చేచేసేరా అన్నది వారికే తెలియాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడిందా అన్న అనుమానం కలుగుతోంది. ఇలాంటి దుస్థితి నుంచి ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలీస్ వ్యవస్థ ఎప్పుడు తన పరువు నిలబెట్టుకుంటుందో చూడాలి మరి

## ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైఎస్సార్సీపీ హయాంలో ముంబయి నటిపై నమోదైన అక్రమ కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును ఏపీ సీఐడీ పోలీసులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో అరెస్ట్ చేశారు. జగన్ హయాంలో పీఎస్సార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. జగన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న ఆంజనేయులును హైదరాబాద్ నుంచి విజయవాడలోని సీఐడి కార్యాలయానికి తీసుకువచ్చారు. ఈ కేసులో ఆయన్ను సీఐడీ పోలీసులు విచారిస్తున్నారు. పీఎస్ఆర్‌తో పాటు పలు కీలకపత్రాలను సీఐడీ పోలీసులు వెంట తీసుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నకేఆర్ సూర్యనారాయణను తుపాకితో బెదిరించారని పీఎస్ఆర్ ఆంజనేయులుపై గుంటూరు సీఐడీ పీఎస్‌లో మరో కేసు నమోదయ్యింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని పీఎస్ఆర్ ఇంటి వద్ద సోమవారం సీఐడీ పోలీసులు పరిశీలించారు. దీన్ని గమనించిన పీఎస్ఆర్ బేగంపేటలోని ఆయన వియ్యంకుడి ఇంటికెళ్లారు. ఉదయం 5 గంటలకు ఆంజనేయులును సీఐడీ అరెస్టు చేసింది. అక్కడి నుంచి మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌కు పీఎస్ఆర్‌ను తీసుకెళ్లి సోదాలు నిర్వహించారు. తదనంతరం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సీతారామాంజనేయులును ఏపీకి తరలించారు. ఈ కేసులో ఆయన్ను పూర్తి స్థాయిలో సీఐడీ విచారించనుంది. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. విజయవాడ మాజీ సీపీ కాంతిరాణాటాటా, ఐపీఎస్ విశాల్ గున్నితో పాటు ఆంజనేయలు సస్పెన్షన్‌లో ఉన్నారు.

## ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు అరెస్ట్‌పై కాదంబరి జత్వానీ న్యాయవాది స్పందన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముంబైకి చెందిన నటి కాదంబరి జత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై తప్పుడు కేసు నమోదు చేసి, అక్రమంగా నిర్బంధించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పి. సీతారామాంజనేయులును సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. ఈ అరెస్ట్‌పై జత్వానీ తరపు న్యాయవాది నర్రా శ్రీనివాస్ స్పందిస్తూ తీవ్ర ఆరోప ణలు చేశారు.ముంబైలో ఓ పారిశ్రామికవేత్తపై (సజ్జన్ జిందాల్) నటి జత్వానీ పెట్టిన కేసును ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెచ్చేందుకే, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమెపై, ఆమె కుటుంబంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు బనాయించారని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే కొందరు అధికారులు ముంబై వెళ్లి జత్వానీని అరెస్ట్ చేశారని తెలిపారు. బాధితులను 50 రోజులకు పైగా అక్రమంగా నిర్బంధించారని, వారి ఆస్తులను అటాచ్ చేసి, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని, పాస్‌పోర్టులు సీజ్ చేసి, విదేశాల్లో ఉన్న సోదరుడిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని వివరించారు.ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి అడిషనల్ ఎస్పీ విశాల్ గున్నిని సీతారామాంజనేయులు ఆదేశించారని, తన విశాఖపట్నం బదిలీ నిలుపుదల కోసం ఈ పని పూర్తి చేయాలని ఒత్తిడి తెచ్చారని గున్నినే స్వయంగా విచారణలో వెల్లడించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలోనే ఈ కుట్రకు సంబంధించిన చర్చలు జరిగాయని గున్ని చెప్పినట్లు తెలిపారు. ఐపీఎస్ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారని, దీని వెనుక అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, అసలు సూత్రధారులను బయటకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర ఐపీఎస్ అధికారులకు హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ఆయన కోరారు. సీతారామాంజనేయులు అరెస్ట్‌తోనైనా బాధితులకు న్యాయం జరగాలని, నిందితులకు శిక్ష పడాలని శ్రీనివాస్

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

ప్రజాభూమి పలాస:

బ్రాహ్మణతర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ ప్రపంచ ధరిత్రి దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు మన ఇంధనం మన భూగోళం గుర్తుగా విద్యార్థులు గ్లోబు ఆకారంలో మానవహారంగా పున రుత్పాదక ఇంధనాలు అయినా సౌర పావన జీవ ఇంధనాలుగా ఏర్పడి సేవ్ ఎర్త్ నినాదంతో భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందించారు.

## ఏపీని దోచుకుంటున్నారు...

మొదటిపేజీ తరువాయి

ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల కింద గత ఏడాది రూ. 3,900 కోట్లు బకాయి పెట్టారని, ఈ ఏడాది కూడా చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. పెన్షన్ల సంఖ్యను తగ్గించారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపిం చారు. తాము గతంలో సంక్షేమ పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయ డానికి బటన్ నొక్కామని, ఇప్పుడెందుకు అలా చేయడం లేదని జగన్ ప్రశ్నించారు. బటన్ నొక్కితే డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళతాయని, మధ్యలో దోచుకోవడానికి ఏమీ ఉండ దనే ఉద్దేశంతోనే చంద్రబాబు బటన్ నొక్కడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదా యం తగ్గిపోతుండగా, ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయని ఆరోపించారు. ఇలాం టి క్లిష్ట పరిస్థితుల్లో పీఏసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని జగన్ పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ వైఫల్యాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైసీపీకి మీడియా బలం తక్కువగా ఉన్నం దున... సోషల్ మీడియాను, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ను ఒక ఆయుధంగా వాడుకోవాలనే విష యంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు.గతంలో కాంగ్రెస్‌ను వీడినప్పుడు కూడా ఇలాం టి దుష్ప్రచారాలు ఎదుర్కొన్నామని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశా రు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరని, ప్రజల అంతి మ తీర్పును ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలోనే నాయకులు ఎదుగుతారని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధిం చిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు<

## లిక్కర్ స్కామ్‌లో నా పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిది: విజయసాయిరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం సిట్ ద్వారా విచారణ జరిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి పలువురిని సిట్ ప్రశ్నించింది కూడా. అలాగే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సాక్షిగా సిట్ అధికారులకు తన వాంగ్మూలం ఇచ్చారు. ఇప్పుడు తాజాగా ఈ స్కామ్‌పై ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిదని ట్వీట్ చేశారు. ఇందులో నుంచి తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు తన పేరును లాగుతున్నారని ఆరోపించారు. మద్యం కుంభకోణం దొంగలను బయటకు రప్పించేందుకు తాను పూర్తిగా సహకరిస్తానని మాజీ ఎంపీ తెలిపారు."ఏపీ మద్యం కుంభకోణంలో నా పాత్ర విజిల్ బ్లోయర్. తప్పించుకునేందుకు దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరును లాగుతున్నారు. ఏ రూపాయీ నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల బట్టలు సగమే విప్పారు. వారి మిగతా బట్టలు విప్పేందుకు నేను పూర్తిగా సహకరిస్తాను" అంటూ విజయసాయిరెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశారు.కాగా, లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్ట్ తర్వాత సాయిరెడ్డి ఈ ట్వీట్ చేయడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, వైసీపీ హయాంలో జరిగిన ఈ లిక్కర్ స్కామ్‌లో కర్త, కర్మ, క్రియ అంతా కూడా కసిరెడ్డే అని విజయసాయిరెడ్డి ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

అక్టోబర్,



ప్రజాభూమి



## ఎమ్మెల్సీ, వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ తోట త్రిమూర్తులు పుట్టినరోజుని ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి మండపేట



రాష్ట్ర శాసనమండలి సభ్యులు మరియు వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ తోట త్రిమూర్తులు పుట్టినరోజు పురస్కరించుకుని స్థానిక విజయలక్ష్మి నగర్ పార్టీ ప్రధాన కార్యాలయంలో టౌన్ పార్టీ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో పార్టీ కేడర్ అందరితో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రెడ్డి రాధాకృష్ణ, కర్రీ పాపారాయుడు విచ్చేసి జన్మదినం సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర ప్రజానాయకుడు ప్రజలతోను పార్టీ కార్యకర్తలతోనూ ఎల్లప్పుడూ తోడుగా ఉండే నాయకుడు తోట త్రిమూర్తులు ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాదు, మందపల్లి రవి కుమార్, మారిశెట్టి సత్యనారాయణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, షేక్, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, కూడిపూడి రాంబాబు, సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, యరమాటి వెంకన్నబాబు, జొన్నపల్లి సత్తిబాబు, మొండి మురళి, యర్నేన సత్యం, వెలగల సత్యనారాయణ రెడ్డి, అడబాల వీరబాబు, బేబీ కేదార్నాథ్, మడికి ఆనందరావు, జలాల్, సాధనాల శివ, తణుకు అశోక్, శాఖా సత్యనారాయణ, బిల్లకుర్తి అంజి, గుణిపే ఆనంద్, శెట్టి నాగేశ్వరరావు, కౌనగళ్ళ భాస్కరరావు, చిక్కాల రాంబాబు, కొండపల్లి రాజేంద్రప్రసాద్, కొమ్మోజి నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం అకుంఠిత దీక్షతో పోరాడిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



30 సంవత్సరాల నుంచి మంద కృష్ణ మాదిగ తన కుటుంబానికి దూరమై ఆరోగ్యం కోల్పోయి తిండి ఉన్నా లేకపోయినా, జనాలను రోడ్ల మీదకు తీసుకుని వచ్చి, అంబేద్కర్ చెప్పినట్లు సమీకరించు బోధించు పోరాటం చెయ్ ఇవన్నీ కూడా ఏ రోజు మార్గం తప్పకుండా అదే పద్ధతి ఫాలో అవుతూ, అంబేద్కర్ స్ఫూర్తిని ఆయుధంగా పెట్టుకొని, ఎస్సీ వర్గీకరణ కోసం అకుంఠిత దీక్షతో పోరాడిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని, ఏ ఎస్ డి ఎస్. సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు. టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్. జనసేన అధ్యక్షులు మూలకాల సాయికృష్ణ. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి. బొర్రా నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని బీసీ కాలనీలో మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాదిగ పోరాట సమితి ఉత్తర ఆంధ్రకోస్తా అనుబంధ సంఘాల జిల్లా నేత ముమ్మడి వరపు చినసుబ్బారావు, ఏ ఎస్ డి ఎస్. సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు. టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్. జనసేన అధ్యక్షులు మూలకాల సాయికృష్ణ. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి. బొర్రా నరేష్ కుమార్ చేతుల మీదుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ న్యాయం, ధర్మం కోసం చేసిన పోరాటం గెలిచింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు. బొర్రా నరసింహరావు. ముత్యాల సిద్ధు. మాజీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్.బొర్రా సూరిబాబు. బొర్రా అది. జనసేన మండల కార్యదర్శి బాగుల అంజనరావు. వడ్డీగూడెం ఉప సర్పంచ్. కోట్ల శ్రీనివాసరావు, మాదిగ పోరాట సమితి స్థానిక కార్యకర్తలు బింగి విష్ణుమూర్తి మాదిగ, మోదుగు వెంకన్నబాబు మాదిగ, గడ్డం కృపారావు మాదిగ, మోదుగు నాగేశ్వరరావు మాదిగ, గడ్డం సుధాకర్ మాదిగ, ములకలపల్లి సరోజినీ మాదిగ, గడ్డం ప్రవీణ్ కుమార్ మాదిగ, ముయ్యటి నాగమణి మాదిగ, మొలకపల్లి గంగమ్మ మాదిగ, మోదుగు ఆదిలక్ష్మి మాదిగ, గడ్డం కుసుమ మాదగ, తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం, చింతూరు మండలాల్లో జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం ముంపుకు గురి అవుతున్న వి.ఆర్.పురం, చింతూరు మండలాలో ఉన్న ఆరు గ్రామాల్లో మంగళవారం ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలను మంగళవారం నిర్వహించారు. చింతూరు ఐటిడిఎ పీఓ అపూర్వ భరత్ ఏ జి కోడేరు, అడవి వెంకన్న గూడెం, ప్రతిపాక, గుండు గూడెం, రామవరం, మరియు రామవరం పాడు గ్రామాల్లో గ్రామ సభలకు హాజరు అయి నిర్వాసితుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. జాబితాలో అనర్హుల అయిన వారి నుండి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు స్వయంగా అభ్యంతరాలు నిర్వాసితులు నుండి స్వీకరించి వీటిని మళ్ళీ రెండవ గ్రామసభ నాటికి అర్హులైన వారిని తుది జాబితాలో పేర్లను చేర్చటం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ ఆరు గ్రామాల్లో మొత్తం 1753 పిడిఎఫ్ లు ఉండగా, 1605 మంది అర్హులుగా గుర్తించడం జరిగినది. ఈ ఆరు గ్రామాల వారు వెంటనే తదుపరి డ్రాఫ్ట్ ఆర్ %డ%ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనల కోసం అన్ని ఫిజికల్ డాక్యుమెంట్స్ వెంటనే సచివాలయంలో సమర్పించాలి అని పీఓ తెలిపారు. ఇప్పటికీ వరకు 24 గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, మిగిలిన 8 గ్రామాలకు కూడా వచ్చే వారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు. మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రథమ ఉత్తీర్ణత స్థాయిలో మార్కులు సాధించిన సుమశ్రీ



ప్రజాభూమి,వి.ఆర్.పురం.

తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి ఇంటర్మీడియట్ పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, విఆర్ పురం మండలంలోని వి ఆర్ పురం గ్రామానికి చెందిన లొల్ల శివ సాయి ప్రసాద్ కుమార్తె, సుమశ్రీ ( బైపీసి 989/1000 ) ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రథమ ఉత్తీర్ణత స్థాయిలో మార్కులు సంపాదించింది. ఇట్టి విషయం తెలుసుకున్న మండల ప్రజలు, నాయకులు పుర ప్రముఖులు, విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. మట్టిలో మాణిక్యం లాంటి పిల్లలు మన మండలం మన మన గ్రామానికి చెందిన వారై ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని పెద్దలు పొగడ్తలతో కొనియాడారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు మజ్జిగ పంపిణీ...

### దాతలైన చిలకమర్తి రమణ, భాస్కరరావులని అభినందించి న డాక్టర్ సౌమ్య

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మానవతా దృక్పథంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి చిలకమర్తి చెల్లయ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చిలకమర్తి రమణ,భాస్కరరావులు సహాయం చేశారు.ఈ మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలైన చిలకమర్తి రమణ, భాస్కరరావులని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తి అరికట్టేందుకు నీటి నిల్వ వనరులను నిర్మూలించండి..

**మలేరియా డెంగ్యూ వ్యాధి నమోదు కాని జిల్లాగా తీర్చిదిద్దండి..**

**2030 నాటికి దేశ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యం..**

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి దోమల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేది శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ స్థాయిలో ప్రతి కుటుంబానికి దోమల వ్యాప్తి పై రూపొందించిన కర పత్రాన్ని వైద్య ఆరోగ్య, సచివాలయ అధికారులు తప్పనిసరిగా అందించి అవగాహన కల్పించాలన్నారు. 2030 నాటికి దేశ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యానికి ముందే మలేరియా డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధులు దోమల



ద్వారానే వ్యాప్తి జరుగుతుందని ముఖ్యంగా అర్బన్ ప్రాంతాలలో డెంగ్యూ, రూరల్ ప్రాంతాలలో మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వీటి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నీటి నిల్వ వనరులను గుర్తించి నిర్మూలించాలన్నారు. ఇంటి పరిసరాలలోని పనికిరాని డబ్బాలు, తొట్లు, కూలర్లు, టైర్లు, కొబ్బరిబొండాలలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలానికి ముందే పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మేజర్ ఇరిగేషన్ స్మాల్ నీటి నిల్వ వనరులను గుర్తించి వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు ఉదయం మైక్ ద్వారా దోమల వ్యాప్తి అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. డోర్ టూ డోర్ అవగాహన కర పత్రంతో చైతన్యవంతులు చేయాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో నీటి నిల్వల వల్ల దోమల వ్యాప్తి ప్రభలతుందని ఇందుకు అవసరాల మేరకే నీటి నిల్వ ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని రైల్వే శాఖకు చెందిన స్థల పరిసరాలలోని వాంబేకాలనీలో నీటి నిల్వ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంల ఫ్రైడే డ్రైడేలో అన్ని శాఖలు పాల్గొన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. మలేరియా వ్యాధి రహిత దేశంగా శ్రీలంక గుర్తింపు పొందడానికి కారణం ఆ దేశంలో నమోదు అయిన మలేరియా కేసును ఫాలోఅప్ చేయడంతో పాటు వ్యాధి కారణాన్ని గుర్తించి నిర్మూలించే లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నారన్నారు. ఫ్రైడే డ్రైడే రోజు అధికారులు ప్రతి ఇంటి ముందు వాడకుండ ఉంచిన వాటర్ డ్రమ్స్, సిమ్మెంట్ కుండీలలో నీటి నిల్వలు, మొక్కల కుండీలు, సెప్టిక్‌ట్యాక్ వెంట్ పైపు పైన మూసి ఉంచేలా, దోమల మెష్‌డోర్స్ ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలనికి ముందే నీటి నిల్వ కారకాలను నిర్మూలించి దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా డెంగ్యూ వ్యాధి నమోదు కాని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, అదనపు డియంఅండ్‌హెచ్‌వో డా. ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి మోతిబాబు, డిపివో పి. లావణ్య కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డియంఎఫ్ విజయ కుమారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షులు డా. బి. హనుమయ్య, డిసిహెచ్‌ఎస్ డా. కె.వి.ఎస్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ముగిసిన ఏడవ పోషణ్ పక్వాడ ప్రచారం

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

వార్షిక పోషకాహార అవగాహన ప్రచార కార్యక్రమం, ఏడవ పోషణ్ పక్వాడ రాష్ట్రవ్యాప్తంగా వందలాది కార్యక్రమాలతో ఈరోజు ముగిసింది. పిల్లలు మరియు మహిళల్లో ఆరోగ్యకరమైన మరియు పౌష్టికాహార వినియోగం ప్రోత్సహించడానికి 15 రోజుల ప్రచారం ఏప్రిల్ 8న ప్రారంభమైంది. ఈ ఏడాది, శిశువుల అభివృద్ధికి కీలకమైన కాలంగా శిశువుల జీవితంలోని మొదటి 1000 రోజులపై అవగాహన కల్పించడం ప్రత్యేక లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు జరిగాయి.

పోషణ్ అభియాన్‌లో భాగంగా, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క క్షేత్ర ప్రచార విభాగం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ద్వారా కోడుమూరు, గుత్తి , రాజనగరం, నెల్లూరు, తిరువూరు, పెడన, రావిపాడు, కాకినాడ, అనకాపల్లి మరియు విశాఖపట్నం వంటి కేంద్రాలలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ప్రైవేట్ రిజిస్టర్డ్ ట్రూప్స్ (%ూ = ు%లు) ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. సమగ్ర శిశు అభివృద్ధి సేవల (%×జ ఐ ూ%) సమన్వయంతో సీబీసీ యొక్క ట్రూప్స్ అంగన్‌వాడీ కేంద్రాలలో సాంస్కృతిక, పాటలు, వీధి-నాటకం మరియు తోలుబొమ్మలాట ప్రదర్శనను నిర్వహించాయి.

పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడంలో మరియు ఈ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో ఆరోగ్యకరమైన పోటీని సృష్టించడానికి మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉత్తమ ప్రదర్శన చేసిన తొలి వెయ్యి పంచాయతీలకు లక్ష రూపాయలను ప్రోత్సాహకంగా ప్రకటించినట్లు పిఆర్‌టిలు మరియు ఐసిడిఎస్ అధికారులు పంచాయతీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం కింద, మెరుగైన వ్యక్తిగత ప్రయోజనాలను పొందడానికి పోషన్ ట్రాకర్ వంటి యాప్‌లను ఉపయోగించాలని కేంద్రం లబ్ధిదారులకు ఈ ప్రదర్శనల ద్వారా విజ్ఞప్తి చేసింది. లబ్ధిదారుల అభిప్రాయాలను పరిగణించి సుపోషిత్ గ్రామ పంచాయతీలను ప్రకటించడంలో మరియు అత్యుత్తమ ప్రదర్శనచేసిన వివిధ గ్రామాల పురోగతిని పర్యవేక్షించి పంచాయతీలకు ప్రోత్సాహకాలను ప్రకటించడంలో కూడా పోషన్ ట్రాకర్ సహాయపడుతుంది.

పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు మరియు జీవనశైలిపై సందేశాలను వ్యాప్తి చేయడం ద్వారా అంగన్‌వాడీ స్థాయిలో రోజువారీ పోషన్ పక్వాడా ప్రచారాలలో పాల్గొనడానికి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, గుంటూరు, నెల్లూరు మరియు కర్నూలు క్షేత్ర కార్యాలయాల పరిధిలో సీబీసీ చురుకైన పాత్ర పోషించింది. తోలుబొమ్మలాట ద్వారా ప్రదర్శన చేసిన శ్రీ బాలాజీ నిలయం ఆర్ట్ పెర్ఫార్మెన్స్ కమిటీని కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిర్వాసితుల కాలనీలలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక జాబ్ మేళాలు

**విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందజేత..**

**త్వరలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తాం.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్**

ప్రజా భూమి ఏలూరుప్రతినిధి



నిర్వాసిత కుటుంబాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకజాబ్ మేళాలు నిర్వహిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం రౌతుగూడెం నిర్వాసితులు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించడంతోపాటు వారి జీవనానికి అవసరమైన రేషన్ కూడా అందిస్తున్నామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు. ప్రాజెక్ట్ మూలంగా 379 గ్రామాలు ముంపుకు గురౌతున్నాయని ఇందుకోసం నిర్వాసితులకు రూ. 4,853 కోట్ల రూపాయలు పరిహారం అందించామన్నారు. ప్రాజెక్ట్ కోసం తమ భూములు త్యాగంచేసిన నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తి చిత్తశుద్ధితోఉన్నారన్నారు. నిర్వాసితుల కాలనీల్లో త్రాగునీరు, సిసి రోడ్లతోపాటు స్కూల్స్, అంగన్వాడీ, ఆసుపత్రులు, రేషన్ షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి కుటుంబానికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. అంత్యోధయ అన్నయోజన కార్డులు అందించేందుకు సర్వే చేపట్టగా 10 వేల కుటుంబాలు ఉండగా ఇంతవరకు 3 వేల కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి, కొత్తగా వివాహమైన వారికి త్వరలో రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈనెలాఖరుకు ఈకెవైసి ప్రక్రియ పూర్తవుతుందని ఆపిదప కొత్తరేషన్ కార్డుల జారీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో 5 సంవత్సరాలు దాటి పాడైన ఇళ్లకు మరమ్మతులు చేపట్టేందుకు సర్వేచేసి వివరాలు ప్రతిపాధిస్తే మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. త్రాగునీటి సమస్యవున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సంక్షేమం తోపాటు అభివృద్ధికూడా కూటమి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషిచేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఎన్ టిఆర్ భరోసా కింద రూ. 2,700 కోట్ల రూపాయలు 63 లక్షల మందికి పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా రానున్న విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకంకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు 48 గంటలలోపుగానే వారి ఖాతాలకు సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలి.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి,బుట్టాయగూడెం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, అందుకోసం కష్టపడి, ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు. బుట్టాయిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు వెట్రి సెల్వి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి విద్యార్థులతో ముచ్చటిస్తూ ఇష్టపడి చదువుకుని విద్యలో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుని లక్ష్యాలను సాధించగలరని అన్నారు. తాము చదువుకున్న రోజుల్లో చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడ్డామని,మీరు చదువుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశలో బాధ్యతలు ఉండవని, మీ బాధ్యతలను మీ తల్లిదండ్రులు మోస్తూ మిమ్మల్ని ఉన్నత విద్యావంతులను చేసే లక్ష్యంతో కష్టపడతారని, తల్లిదండ్రుల కష్టంపై విద్యార్థులు ఆలోచన చేయాలన్నారు. తమ పిల్లలను విద్యావంతులు చేసినందుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని, ఈ విషయాన్ని గుర్తుంచుకుని వారి కలలను సాకారం చేసే బాధ్యత విద్యార్థులపైనే ఉందని జిల్లా కలెక్టరు నొక్కి చెప్పారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గ్రహించి ఆ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని అన్నారు. చదువుతోపాటు భవిష్యత్తును ఏ విధంగా మలుచుకోవాలి, పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు చదివితే ఏ ఏ అవకాశాలు ఉంటాయి తదితర విషయాలను తరచూ పిల్లలకు తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులు తెలియజేస్తేనే విద్యార్థులకు చక్కగా



బోధపడుతుందని తెలిపారు.సోషల్ మీడియాకు, సెల్ ఫోన్లకుకు దూరంగా ఉండాలని, ఇంటర్నెట్ ను ఉన్నత విద్యకు, ఉన్నత విలువలకు ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులకు తల్లి,తండ్రి, దైవం అన్ని గురువే అని అటువంటి మహత్తర అవకాశం ఉపాధ్యాయులకు ఉందని అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి పాఠశాలలో తరగతి గదులను, పరిసరాలను, మరుగుదొడ్లను, ల్యాబ్ లను,
తదితర వాటిని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇరప గంగాదేవి, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు

## తొలి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప సోషలిస్టు విప్లవ కారుడు లెనిన్...

### సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు...

భీమవరం, ప్రజాభూమి



శ్రమదోపిడీ,ఆర్థిక, అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా విప్లవోద్యమాన్ని నిర్మించి రష్యాలో తొలి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ ఆశయ సాధనకు అందరూ పునరంకితం కావాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. సోషలిస్టు విప్లవకారుడు వి.ఐ.లెనిన్ 155 వ జయంతి సందర్భంగా మంగళవారం భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల దోపిడీ, నియంత పాలనకు వ్యతిరేకంగా ఆ దేశ రైతాంగం, కార్మిక వర్గాన్ని ఏకం చేసి విప్లవోద్యమాన్ని నిర్మించి రష్యన్ ప్రజలను పట్టి పీడిస్తున్న జార్‌ల నియంతపాలన అంతం చేసిన సోషలిస్టు విప్లవ యోధుడు లెనిన్ అన్నారు. .స్వాతంత్ర్య అనంతరం దేశ పునర్ నిర్మాణానికి లెనిన్ స్ఫూర్తితో రష్యా సోషలిస్టు ప్రభుత్వం ఇతోధికంగా భారతదేశానికి సహాయ సహకారాలందించడం జరిగిందన్నారు.లెనిన్ పోరాట స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి నిరంతర కృషి సాగించాలని పేర్కొంటూ లెనిన్ కు నివాళు లర్పించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం. సీతారాం ప్రసాద్, ప్రజానాట్యమండలి నాయకుడు ఛాన్ భాషా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న మూడేళ్ళ బాబుకు రూ లక్ష సహాయం

### బాధిత కుటుంబ సభ్యులకు సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం ప్రజా భూమి



ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని, బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న మూడేళ్ళ బాబుకు సహకారం అందించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న మూడేళ్ళ బాబుకు భీమవరం పట్టణానికి చెందిన దాతలు రూ లక్ష ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. భీమవరం 27వ వార్డుకు చెందిన కాసారపు దుర్గాప్రసాద్ మూడేళ్ళ కుమారుడు వేహాంత్ అర్జున్ బ్లడ్ క్యాన్సర్ తో విజయవాడ రెయిన్ బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. భీమవరంకు చెందిన రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్ రూ 50 వేలు, భీమవరం డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఈ ఫైనల్ ఇయర్ విద్యార్థులు జి పాల్ రోనాల్డ్, జి దీపక్, ఈ సంజయ్ బాబు, జె ఆంజనేయ ప్రసాద్, బి ఫణీంద్ర లు కలిసి రూ 50 వేలు మొత్తం రూ లక్ష సహాయాన్ని అందించారు. విరాళాలు అందించిన దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ బాబీ, పాలపర్తి సాగర్, లంకి చిన్ని పాల్గొన్నారు.

## కలెక్టర్ వద్ద ధర్నాకు కార్మికులంతా పాల్గొనాలి


ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం సోదరులారా 24వ తారీఖు కలెక్టర్ ఆఫీస్ దగ్గర భవన నిర్మాణ కార్మికులు ధర్నా జరుగుతుందనీ మండలంలోని కార్మికులందరూ పాల్గొనాలని జీలుగుమిల్లి భవన నిర్మాణ కార్మికుల మండల ప్రెసిడెంట్ చిట్టి బొమ్మ కొండలరావు కోరారు. రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకొస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా అనేకమంది ఎమ్మెల్యేలు కూడా భవన నిర్మాణ కార్మికులు అందరూ ఓట్లు వేసి గెలిపించారు అని చెప్పారు. వారు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డులోని 1600 కోట్ల రూపాయలను సంక్షేమ బోర్డుకి జమ చేసి అనేకమంది కార్మికులు ప్రమాదవశాత్తు కాళ్లు చేతులు నడుములు విరిగి ఇబ్బంది పడుతున్నారు. ఓటమి ప్రభుత్వము సంక్షేమ బోర్డుని కొనసాగించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని,యాక్సిడెంట్ గా చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవా ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. ఇందులో పల్లంటి రాంబాబు కాసుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వైభవంగా గుడ్లగురవమ్మ పదో వార్షికోత్సవం.

ప్రజా భూమి, కామవరపుకోట



మండలం కేంద్రం సమీపంలో పాతూరు వాలీసుగ్రీవుల గట్టు దగ్గర శతాబ్దాల చరిత్ర ఉన్న శ్రీ గుడ్లగురవమ్మ అమ్మవారి ఆలయ పదో వార్షికోత్సవం రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. సోమవారం ఊరేగింపు, పూజలు.. మంగళవారం పూజల అనంతరం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. పీఎస్ఎల్ ఆచార్యుల వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీతో పాటు మాపీ ఎంపీపీ మద్దిపోటి నాగేశ్వరరాంబాబు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, ఘంటా సత్యంబాబు, నెక్కలపు సూర్యనారాయణ తదితరులు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. పలురు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నిర్వాసితుల త్యాగం మర్చిపోలేనిది

### జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,

ప్రజా భూమి, జీలుగుమిల్లి




పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం మండలంలోని నిర్వాసిత గ్రామాలైన కట్కూరు, ఎర్రవరం గ్రామాలను స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మనోహర్ నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్వాసితులందరికీ అంత్యోదయ పథకం నిర్వాసితు కుటుంబాలకు ప్రతినెల 35 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి కార్యక్రమం మాదిరిగానే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. ఇకనుండి రేషన్ కార్డులు అన్ని ఏటీఎం కార్డు సైజులో ఆధునికరించి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జీలుగుమిల్లి పాలచర్ల సిసి రహదారిని ప్రారంభించారు. ఎర్రవరంలో కాలనీ ఇళ్లను పరిశీలించి రిపేర్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంట మురళి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, కూటమి నాయకులు, టిడిపి జిల్లా ప్రతి సంఘం ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, సేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అధ్యక్షులు సుంకపల్లి సాయి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి లు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, బిజెపి ఏడు మండలాల నాయకులు, ఎంపిటిసి నాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మావుళ్ళమ్మ కు స్వర్ణ వస్త్రాన్ని పూర్తి చేస్తాం

### 200 గ్రాముల బంగారం ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందజేత

భీమవరం ప్రజాభూమి.



భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి స్వర్ణ వస్త్రాన్ని పూర్తి చేస్తామని, స్వర్ణ వస్త్రానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన ఇన్నమూరి యోగ శివాన్స్, వేదన్ష్, పి హర్షిల్ 200 గ్రాముల (సుమారు 20 లక్షల విలువ కలిగిన) బంగారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా స్వర్ణ వస్త్ర నిధి సేకరణ సంఘంకు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అమ్మవారి స్వర్ణ వస్త్రానికి దాతలందిస్తున్న సహకారం అద్వితీయమని, త్వరలోనే అమ్మవారికి స్వర్ణ వస్త్రాన్ని కూడా పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం దాతలను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఐ కృష్ణారావు దంపతులు, స్వర్ణ వస్త్ర నిధి సేకరణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాపిత ఉద్యమం

### -ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాభూమి భీమవరం



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ వద్ద ఉపాధి హామీ కూలీల సమస్యలపై మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు డ్వామా ఏ పీ డి ఓ సుజాత రాణి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి .అధ్యక్షత వహిం చారు .ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ 2024 డిసెంబర్ నుండి అంటే సుమారు నాలుగు నెలలు పనిచేసిన వేతనాలు ఇవ్వకపోతే కూలీలు ఎలా బ్రతుకుతార ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో 25 కోట్ల 42 లక్షల 8వేల 973 బకాయి ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం త్వరిత గతిన వేతనాలు విడుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా మస్టర్ వేయటం వల్ల కూలీలు ఫోటో దిగటం కోసం అనేక కిలోమీటర్ల నడవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు. సహాయ కార్యదర్శి బల్ల చిన వీరభద్రరావు. జక్కం శెట్టి వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రి కరణ పెరిగి పని దినాలు తగ్గాయని ఉపాధి హామీలో వంద నుండి 200 రోజులకు పెంచాలని. కనీస వేతనం 600 ఇవ్వాలి అన్నారు. పని ప్రాంతంలో సౌకర్యాలు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ పాదుషా. గుబ్బల నాగేశ్వరరావు .సోడ దాసి సంజీవరావు. కానేటి బాలరాజు. గణేష్. మాసవరపు సుబ్బారావు .ఇంజేటి శ్రీనివాస్. పిట్ట రాంబాబు. చించినాడ దుర్గంబ. కే .శివలక్ష్మి . బి .వరలక్ష్మి .పద్మావతి. కడలి రామకృష్ణ .గుడాల సత్యనారాయణ. గుడాల వరలక్ష్మి. సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జీఓనెంబర్ 23/2025 ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలి

ప్రజాభూమి భీమవరం



హౌస్ ఫర్ ఆల్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబరు 23/2025 ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఇచ్చిన జీఓ 23 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని, ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలు డిప్యూటీ తహసీల్దార్ ఇ.నాగార్జునకు కు అందజేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి పేదల స్వంత ఇంటి కల నెరవేరుస్తాం అన్న హామీ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు.స్వంత ఇళ్ళు లేని పేదలు చాలీ చాలని ఆదాయాలతో నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు ఇళ్ళ అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీఓ 23 ఇచ్చిన తర్వాత కూడా దాని అమలుకు ఎందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జీఓ అమలుకు ఆదేశాలిచ్చి అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది మాసాలు అవుతుందని కాలయాపన లేకుండా తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని కోనాల డిమాండ్ చేసారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు ఛాన్ భాషా తదితరులు నాయకత్వం వహించారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవన పరిస్థితులు మెరుగుపరుస్తాం..

### నిర్వాసితులకు ఎ ఎ వై కార్డులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.





పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుట్టాయిగూడెం మండలంలో నాదెండ్ల మనోహర్ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా లక్ష్మదు గూడెం, బుట్టాయగూడెం పంచాయతీల పరిధిలో పలు సిసి రోడ్లను, డ్రైన్లను ప్రారంభించారు. రెడ్డి గణపవరం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని నిర్వాసితుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ బహుళార్థసాధక సాగునీటి ప్రాజెక్ట్ అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వాటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజీల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీలలో ఎట్టిపరిస్థితులలోను త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరం నుండి 9 వేల 600 రూపాయలతో తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో పథకం వర్తింప చేస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే పునరావాస కాలనీలో మొదటివిడతలో సర్వే చేసి కార్డులు అందిస్తున్నామని, ఇంకా అర్హులైవరైనా ఉంటే వారికి కూడాఅందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ముంపు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అంత్యోదయ అన్నా యోజన అర్హులని గుర్తించడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు ప్యాకేజి తో పాటు ఆయా కుటుంబాలు జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నమన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేదల, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ఎన్నడూలేని విధంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి 6 నుండి 24 గంటలలోగా వారి ఖాతాలకు కూటమి ప్రభుత్వం సొమ్ము జమచేసిందన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతకు, పెళ్ళైనవారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలన్న నిర్వాసితుల విజ్ఞప్తిని పరిలిస్తామని మంత్రివర్యులు చెప్పారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, నాయకులు కొటికలపూడి గోవిందరాజు, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని గురుగుమిల్లిలో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు ధర్ముల సురేష్ పార్టీ జెండాను ఆవిష్కరించి, మాట్లాడుతూ1969 ఏప్రియల్ 22వ తేదీన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని, నేటికీ 56వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ జరు పుకుం టుందని అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ పేద ప్రజల విముక్తి కోసం పేద ప్రజల పక్షాన, ఆది వాసీల పక్షాన, అహర్నిశలు పనిచేస్తుందని, అన్నారు ఏజెన్సీలోభూమిలేని ఆదివాసిలకు పోడు భూములు కొట్టించి, పోడు వ్యవసాయాలు చేయించి ఆదివాసీలు అభివృద్ధి కోసం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసీల ఉద్యోగాలకు ఉక్కు కవచంగా ఉన్న జీవో నెంబర్3 ని 2019 అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసి, ఆదివాసీలను ఉద్యోగ కల్పనకు దూరం చేశాయని అన్నారు. ఏజెన్సీ లో 1/70 చట్టాన్ని పెసా చట్టాన్ని అటవీ హక్కుల చట్టం 2005 చట్టాన్ని ప్రభుత్వాలు ప్రతిష్టంగా అమ లు చేయడంలో విఫలం అవుతున్నాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పథకం తల్లికి వందనం పథకం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000, అన్నదాత సుఖీభవ పథకం 20,000, మహాశక్తి పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధిగా 18, సంవత్సరములు నిండి 59 సంవత్సరములు ఉన్న ప్రతి స్త్రీకి నెలలు 1500 రూపాయలు పథకాలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం రాఘవ, తగరం బాబురావు, పోతిరెడ్డి ఈ భూషణం, వినోద్, పట్ల చిన్నయ్య, వడ్లపూడి వెంకటేశ్వరరావు, కొమరం నాగార్జున, కాగడ కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## ఘనంగా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం మండలం నవఖండ్రవాడ గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయరాలు మాటాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్యా బోధన అందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంతో పాటు అన్ని సౌకర్యాలు ప్రభుత్వ స్కూల్లో కల్పిస్తున్నారని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవంలో పిల్లలు ఆటపాటలతో ఎంతో ఆనందంగా అలరించారు. అనంతరం పిల్లలకు పాఠశాలలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఛైర్మన్ వరలక్ష్మి, సర్పంచ్ రజనీవాణి సురేష్, ముదర సోమరాజు, మాకా శ్రీను, బాలకృష్ణ, వాసంశెట్టి కామేశ్వరరావు, పిల్లల తల్లిదండ్రులు అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండిజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ప్రారంభం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం చేశారు. దీనికి అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని ఈ నోటిఫికేషన్ అనుసరించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న డీఎస్సీ ఉచిత క్లాసులు ఏప్రిల్ 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న కాపు కళ్యాణ మండపంలో తిరిగి కోచింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టెట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన వారు నియోజవర్గంలో టెట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. టెట్ కోచింగ్ క్లాస్ లో అభ్యర్థులందరూ కష్టపడి క్వాలిఫై అయ్యారో అదేవిధంగా మరింత పట్టుదలతో కోచింగ్ తీసుకుని16,437 ఉపాధ్యాయ ఉద్యోగాలలో అధిక శాతం మన నియోజకవర్గ నుండి ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

## భవిత కేంద్రంలో చిన్నారులకు ఉపకరణములు పంపిణీ చేసిన ఎం పి పి గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మండల కేంద్రమైన ఏలేశ్వరం పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల చిన్నారులకు ఉచిత ఉపకారణములను పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. అర్హత పొందిన విద్యార్థులకు 5 చక్రాల కుర్చీలు,7 వినికిడి యంత్రాలు మొత్తం 12 వస్తువులను సమగ్రశిక్షా ఆధ్వర్యంలో భవితా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి )అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ చిన్నారులకు అనేక విధాలుగా సహకారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల తల్లిదండ్రులనకు పిలుపునిచ్చారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులకు ఉచిత ఉపకారణాలను పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు,యువ నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, సాదె లోవరాజు,ఎంపీటీసీ కొప్పుల బాబ్జి,సిహెచ్సి ఛైర్మన్ వాగు రాజేష్,ఎంపీడీవో సూర్యనారాయణ,ఎంఈఓ లు బి. అబ్బాయి,వరలక్ష్మి, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మను కలిసిన డీఎస్సీ నిరుద్యోగుల వర్మను సాలువతో సత్కరించిన డీఎస్సీ నిరుద్యోగులు.

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో పిఠాపురం నియోజకవర్గం సంబంధించి డీఎస్సీ నిరుద్యోగులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కలిసి సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా డీఎస్సీ ప్రకటించినందుకు డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు తెలుగుదేశం పార్టీకి వచ్చి మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భవిశ్యత్తు రథసారథి ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం, పోరాడే నాయకుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పరిపాలన అంతమొందించడానికి ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం మన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల కోసం, అదేవిధంగా ఐదు సంవత్సరాల నుంచి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక్క డీఎస్సీ పోస్ట్ కూడా బయటకు తీయలేదు, అటువంటిది పాదయాత్రలో ప్రభుత్వం రాగానే %ఖూజ% 16,235 పోస్టులు ప్రకటిస్తామని చెప్పి ఈరోజు మాట నిలబెట్టుకుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి హోదాలో ఈరోజు 16,347 పోస్టులు విడుదల చేయడం జరిగింది. ఇది రాష్ట్రంలో ఉన్న యువకులకి, నిరుద్యోగులకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు నారా లోకేష్... అదే విధంగా 42 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు వరకు కూడా అవకాశం కల్పించి ఏదైతే ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అవకాశం లేకుండానే వారి భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని అవకాశం కల్పించడం జరిగింది. %ఖూజ% ప్రకటించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అందరికీ అదే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పిఠాపురం నియోజవర్గం డీఎస్సీ అభ్యర్థులు నిరుద్యోగులు తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పుడమి తల్లి ఆయుష్ ను పెంచుకుందాం మాజీ గవర్నర్ కొత్తకొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట



భూమిని కాపాడుకున్నప్పుడే మానవాళికి మనుగడని వాకర్స్ హెల్త్ క్లబ్ ఫౌండర్, మాజీ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. ధరిత్రి దినోత్సవ సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రం వద్ద జగ్గంపేట వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త కొండబాబు, ఎమ్మార్వో రమేష్, అగ్నిమాపక అధికారి ఎస్ లక్ష్మణరావు, ఎలక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి మానవులకే కాదు కోట్లాది జీవరాసులకు మొక్కలకు నిలయమని భూమిపై ఏ జీవి అయినా ప్రాణాలతో జీవించాలంటే గాలి, నీరు, ఆహారం అవసరమని మరి భూమిని నాశనం చేస్తుంటే ఈ వనరులన్నీ తరిగి పోతాయని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి మరింత హాని కలుగుతుందని ఇప్పటికే నీరు, ఆహారం కొనుక్కుంటున్నామని భవిష్యత్తులో గాలిని కూడా కొనుక్కునే పరిస్థితి వస్తుందని అన్నారు. గత దశాబ్ద కాలంగా క్రమక్రమంగా జరుగుతున్న మార్పులు మనిషి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఇప్పటికైనా భూమి సమస్యలు పట్టించుకోకపోతే మరెన్నో ప్రమాదాలు చవి చూడవలసి వస్తుందని కొత్త కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సాయిరాం, తోలేటి సూర్యనారాయణ, ముమ్మిడివరపు సురేష్, చంద్రమౌళి వెంకట శాస్త్రి, వి నాగసత్య, మానేపల్లి సతీష్, డి ఉదయభాస్కర్, మాతంశెట్టి సాయిబాబా, రామిశెట్టి చంద్రశేఖర్, కే వి వి శేఖర్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని ప్రభుత్వ సామాన్య హాస్పిటల్(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ను ఆకస్మిక తనిఖీ చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా రోగులను స్వయంగా పలకరించి, వారి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని వారికి అందుతున్న వైద్యం, ఆహారం, పారిశుధ్యం తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని వార్డులు ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్ ను ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించి వారికి అనారోగ్య సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, కోడూరి రమేష్, ముక్క పాలు బాబు, కొత్త ప్రసాద్ పాల్గొన్నారు

## తోపుడు బండితో 2 లక్షల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న రాజస్థాన్ యువకుడు బలరాంపూరి

### ఘనంగా సత్కరించి ఆతిథ్యం అందించిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి జగ్గంపేట



రాజస్థాన్ నుంచి చార్ధామ్ యాత్ర నాలుగు చక్రాల తోపుడు బండితో రాజస్థాన్ కు చెందిన బలరాంపూరి అనే 33 సంవత్సరాల యువకుడు పాదయాత్ర ప్రారంభించి రెండు సంవత్సరాలుగా పాదయాత్ర చేసుకుంటూ జగ్గంపేట చేరుకున్న ఆయనకు తన స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించి ఆతిథ్యం అందించిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అనంతరం వారిని వైద్య పరీక్షలు కూడా చేయించి వారి ఆరోగ్య సమస్యలను కూడా పరిష్కరించారు. ఈ సందర్భంగా బలరాంపూరి మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రం నుంచి మొదలుపెట్టి నా చార్ధామ్ యాత్ర వచ్చే నెల ఏడో తారీఖు రెండు సంవత్సరాలు పూర్తవుతుంది అని ఆయన తెలియజేశారు, జగ్గంపేటలో నాగేంద్ర చౌదరి మాలాంటి వారికి ఆతిథ్యం అందిస్తున్నారని మార్గమధ్యలో అనేకమంది మాకు తెలియజేయడంతో ఈరోజు జగ్గంపేట చేరుకున్న నాకు ఘన స్వాగతం పలికి సత్కరించి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు నేను ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేశారు అని అన్నారు. ఈరోజు అంతా ఇక్కడ ఉండి రేపు ఉదయం మళ్ళీ ప్రయాణం కొనసాగిస్తాను అని తెలియజేశారు. చార్ధామ్ యాత్ర తోపాటు పాకిస్తాన్ లో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు చైనాలో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు నేపాల్ లో ఉన్నటువంటి హిందూ దేవాలయాలు కూడా దర్శనం చేసుకుంటాను అని మొత్తంగా రెండు లక్షల కిలోమీటర్లు ప్రయాణం కొనసాగుతుంది అని తెలియజేశారు .ఇది ఎన్ని రోజులు పడుతుంది అనేది నా చేతిలో లేదు అని భగవంతుడు ఎన్ని రోజుల్లో చేస్తే అన్ని రోజులు పాదయాత్ర చేసుకుంటూ ఈ బండి తో సుకుంటూ అన్ని దేశాలు తిరిగి హిందూ దేవాలయం దర్శనం చేసుకుని ధర్మ రక్షణ కోసం హిందూ ధర్మం కోసం ప్రచారం చేస్తాను అని తెలియజేశారు. ముఖ్యంగా నా ప్రధాన డిమాండ్ గోవును జాతీయ జంతువుగా, ప్రతి రాష్ట్ర జంతువుగా ప్రకటించాలని నినాదాలు నా బండి పై రాయించుకుని ప్రయాణం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి. రాజస్థాన్ కు చెందిన తిరుమల ఎలక్ట్రానిక్స్ అధినేత జితేంద్ర పురోహిత్, రెడ్డి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహణ

### హాజరై స్వయం గా వడ్డించిన రామచంద్రపురం గ్రామం సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .

ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. కార్యక్రమానికి రామచంద్రపురం గ్రామం సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మేడిపోయిన శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, సూరపరెడ్డి నరేష్, గంధం శ్రీనివాస్,సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ , డ్రిల్ మాస్టర్ , అడబాల వీరబాబు, ముత్యాల వెంకటరాజు,ఎర్ర సాయి ఇతరులు ఉన్నారు

## సభకు గైరహాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి:ఎంపీపీ చలగళ్ల దొరబాబు.

ప్రజా భూమి గండేపల్లి.



మండల సర్వసభ్య సమావేశానికి సమాచారం ఇవ్వకుండా గైర్హాజర్ అయిన అధికారుల పట్ల తీర్మానం పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీపీ చలగల దొరబాబు తెలిపారు. మండలాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో మండల శాఖ అధికారులు వారి సమస్యలను, చేయబోయే పనులను గురించి వివరించారు. మల్లేపల్లి ఎంపీటీసీ వీరబాబు తమ పొలం రిజిస్ట్రేషన్ చాలా కాలమైనప్పటికీ ఆన్లైన్ కావటం లేదని తహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు.త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం నేపథ్యంలో త్రాగునీరు సమస్య వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కి సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులు ఎమ్మార్వో ఆఫీస్ కి రాకుండా నేరుగా పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకుందని, అదేవిధంగా వంద సంవత్సరాల క్రితం జరిగిన సర్వేను రి సర్వే రూపంలో సర్వే చేయించి ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూములుకు , రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు .ఎంపీపీ చలగళ్ల దొరబాబు మాట్లాడుతూ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నాతి బుజ్జి ప్రమోషన్ పై జిల్లా అధికారిగా ఏలూరు వెళ్లబోతున్నారని ఆమె గత 24 సంవత్సరాలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది గత ఏడు నెలల క్రితం గండేపల్లి ఎంపీడీవో గా వచ్చారన్నారు.ఆమె వచ్చిన తరువాత మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ఆమె వేగవంతం చేసిన పనితీరును ఆయన అభినందించారు. మండల పరిషత్ కార్యాలయం అభివృద్ధికి ప్రహరీ గోడ నిర్మాణానికి ఆవిడ ఎనలేని కృషి చేసి గోడ నిర్మించారన్నారు.ఇటు ప్రజలతో అటు కింద స్థాయి సిబ్బందితో స్నేహభావంతో మెలిగి పనిచేయడంలో ఆమెకు సాటు ఆమెకు సాటెవ్వరూ లేరన్నారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారిని నాతి బుజ్జి ను దుస్సాలువతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఈవోపిఆర్ చంద్రశేఖర్, ఏపీఎం సన్యాసిరావు, ఏపీఓ కృష్ణంరాజు,అంగన్వాడి సూపర్వైజర్ నాగ పార్వతి, ఆర్టీసీ ఎలక్షన్ డిపో డిఎం సత్యనారాయణ,తాళ్లూరు సర్పంచ్ శీలామంతుల వీరబాబు, వైద్యాధికారి, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలలిత, పంచాయతీ కార్యదర్శులు తరంగణి, శిరీష, పనింద్ర కుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చారు మజుంధర్ నాయకత్వంలో ఏప్రిల్ 22వ తేదీన సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పడింది..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంలో సిపిఐ ఎంఎల్. పార్టీ పుట్టినరోజు. ఏప్రిల్ 22. సందర్భంగా స్థానిక వినోద్ మిశ్రా నగర్ లోను లింగంపర్తి. సి రాయవరం తిరుమలి. జే అన్నవరం పరిమితడక గ్రామాలలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతకామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో ప్రజా ప్రయోజనాల నిమిత్తం పార్టీ ప్రయోజనం అనే నినాదంతో 1969 సంవత్సరంఏప్రిల్ 22 తేది న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ లేనినిస్ట్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.అమరవీరులందరికి. పార్టీ ఆవిర్భావ సందర్భంగా జోహార్ అర్పిస్తూ కామ్రేడ్ చారు మజురుందార్ ఆశయాలు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. స్థానిక వినోద్ మిశ్రా నగర్ లో గండేటి నాగమణి. గుమ్మడి పాదాలమ్మ లింగంపర్తి సిపిఎంఎల్ నగర్లో కోన గంగా. సి రాయవరం. మొల్లి సత్తిబాబు. ఓమ్మిఅప్పారావు. తిరుమలి. దొమ్మేటి లక్ష్మి గిరిజన సంఘం నాయకులు,రెడ్డి ఆనంద పాల్. జె .అన్నవరం మసిరపు రాజారావు సోమల నాగులపల్లి అర్జునుడు. పరిమితడక గ్రామాలలో నాగులపల్లి సంకురు నాని శెట్టి సత్తిబాబు. పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు పార్టీ నాయకులు నిర్వహిస్తూ దేశంలో హిందూ మతోన్మాదం. పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం మనువాదం అనే నినాదంతో కొట్టుకు పోతుందని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ పథకాలు బూటకమే అని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలోఏలేశ్వరం లింగంపర్తి తిరుమలి సి. రాయవరం. జే అన్నవరం పరిమితరక గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తూ గ్రామ గ్రామనా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండేటి నాగమణి గుమ్మడి పాదాలమ్మ గిరిజన సంఘం నాయకులు రెడ్డి ఆనంద పాల్ గూనాపు సాయి. కందుల వరలక్ష్మి చందక,ప్రసాద్. పందిరి ధర్మరాజు. కోన గంగాధర్. దొమ్మేటి లక్ష్మి. ముల్లిసత్తిబాబు. ఓమ్మిఅప్పారావు రాజుబ్బాయి. నాగులపల్లి అర్జునుడు మశరపు రాజారావు. సోమల కుశల. ఎద్దు బుజ్జమ్మ వల్లి కొండయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## రాజకీయ పార్టీ ల నాయకులు ఎన్నికల నియమావళి పై అవగాహన పెంచుకోవాలి

### కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి



ప్రజాభూమి అమలాపురం

రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలకు సంబంధించి పూర్తి అవ గాహన కలిగి వుండాలనిఅంబేద్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి అన్నారు. మంగళవారం స్థానిక డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశనికి అధ్యక్షత వహించిన ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రాతి పదికగా పరిగణించే ఎన్నికలను ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు స్వయం ప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశార న్నారు ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల సహ కారం ఎంతో ముఖ్యమ న్నారు. ఎన్నికల కమిషన్ తీసుకొస్తున్న పలు సంస్క రణలు నిబంధనలను రాజకీయ పార్టీలకు తెలియజేసేందుకు ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు ఓటర్ల జాబితాలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే సరి చేయడానికి చర్యలు తీసుకుంటానన్నారుఈనెల ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండి న యువతీ, యువకుల కు ఓటు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవ కాశం కల్పించిందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే లా రాజకీయ పార్టీలు, సహకారం అందించాలని మీ-సేవా కేంద్రాలతోపాటు వినియోగదారుల సేవా కేంద్రాల్లో, చరవాణుల్లో ఓటు హక్కు నమోదు చేసుకొనవచ్చున్నారు ఒక ఫొటో, ఆధార్ కార్డు, కుటుంబ పెద్ద ఓటరు కార్డు నెంబర్ సిద్దంగా ఉంచుకుని నమోదు చేసుకోవచ్చన్నారు. మొదట రాష్ట్రం, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం ఎంచు కోవాలనీ. ఆనంతరం వ్యక్తిగత వివరాలు నిర్దేశిత అంశం వద్ద తప్పుల్లేకుండా నమోదు చేయాలన్నారు. చివరగా ఇచ్చిన వివరాలన్నీ వాస్తవమేనని డిక్లరేషన్ ఇచ్చి సబ్మిట్ చేస్తే బి ఎల్ ఓ స్థాయిలో విచారణ చేసి ఓటరు కార్డును జారీ చేస్తారన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ నమోదులో సమస్యలు సందేహాలు ఉంటే తమ దృష్టికి తెచ్చి నివృత్తి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని డీటీ శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశనుండి నేర్పిన క్రమశిక్షణే భావితరాలకు స్ఫూర్తి



ప్రజాభూమి అమలాపురం

ఉప్పలగుప్తం స్థానిక శాంతి స్కూల్ నందు మాతృమాత మాతృభూమి మాతృభాష కార్యక్రమాన్ని మంగళ వారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివానిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ,వరల్డ్ రికార్డ్ హోల్డర్, ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత డా.సాంబ శివ రావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - గర్భగుడిలో నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి గురించి భూమి గొప్పతనం గురించి భాష విలువను తెలియజేసే కార్యక్రమమే మాతృమాత మాతృభూమి మాతృభాష అని వివరించారు.శాంతి స్కూల్ నిర్వాహకులు - వరల్డ్ రికార్డ్ గ్రహీత, డా. శాంతి స్వరూప్ పిల్లల చేత తల్లికి పాదాభివందనం, పాద పూజ కార్యక్రమం, తల్లులచే పిల్లలకు ఆశీర్వచనం నిర్వహించారు.శాంతి స్కూల్ పిల్లల తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో గొప్ప వారని, వారిని ఎలా గౌరవించాలో స్వీయ ఉదాహరణ ద్వారా వివరించారు.పిల్లలందరూ తల్లిదండ్రులను గౌరవించాలని వారి మాటకు విలువ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జున్నూరి శ్రీనివాస్, గణేశ్వరి దంపతులు, గ్రామ పెద్దలుఉపాధ్యాయులనుఅభినందించారు. స్కూల్ కరస్పాండెంట్ వెంకట సత్య ప్రసాద్, జయ లక్ష్మి, శివ రావు మాష్టారు, నాగేంద్ర కుమార్,కళ్యాణి, గౌతమ్ గౌడ్, భవాని, డి. లక్ష్మి, దుర్గాదేవి, వనిత, బేబీ, రాజేశ్వరి, సత్య వేణి తదితర స్కూల్ కోఆర్డినేటర్లు స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని విద్యార్థులతో సహపంక్తి భోజనం లో పాల్గొన్నారు.

## పారిశుధ్యంలో గ్రామాన్ని ప్రధమ స్థానంలో పెడతాం



ప్రజాభూమి అమలాపురం

స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పథకంలో భాగంగా గ్రామాన్ని ప్రథమ స్థానంలో చేర్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు విలసవిల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి అన్నారు. గ్రామంలో సక్రంగా ఇంటి పన్నులు చెల్లించిన కుటుంబాలకుచెత్త వేసు కునేందుకుప్లాస్టిక్ టబ్‌లను మంగళవారం పంపిణీచేసారు.రోడ్ ప్రక్కల చెత్త వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి పంచాయి తీని పారిశుధ్యం లో ప్రథమ స్థాయిలో నిలపాలని ఆమేకోరారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయ కులు సలాది సతీష్ మెండి శ్రీ ను సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## ఉష్ణోగ్రతలలు తీవ్రతపై ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి :డాక్టర్ చప్పిడి




ప్రజాభూమి,రామచంద్రపురం.

ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్నాయని ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .స్థానిక తూరంగి స్వామి అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా శ్రీ పద్మారామ్ క్లబ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు ఆధ్వర్యంలో బాటసారు లకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట తిరగరాదని పిల్లలు వృద్దులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంతో మనకి అవసరమైన పని ఉంటే తప్పించి ఎండలో బయట తిరగకూడదని ఎక్కువ నీరు సుమారు మూడు నుంచి నాలుగు లీటర్ల త్రాగాలని అలాగే పుచ్చకాయలు కర్బూజా, కీర,లాంటి ఎక్కువగా పండ్లు తీసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలిపారు. సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్ సత్యనారాయణ సత్యనారాయణ తేజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాజులూరులో రక్తదాన శిబిరం.



ప్రజాభూమి, కాజులూరు.

బుదవారం ఉదయం 10గంటలకు కాజులూరు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రెడ్ క్రాస్ సొసైటీద్వారా థలసేమియావ్యాధి గల చిన్నారుల సహాయార్ధం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంబించనున్నారని ఆయన తెలిపారు. రక్తదానం అనేది మానవ సేవ,ఇతరుల ప్రాణాలను కాపాడే మార్గం అని కావున ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మానవతా దృక్పథంతో రక్త దానం చేసిప్రాణాలు కాపాడవలసినదిగా వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.విషయాన్ని మండలపరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు తెలియజేశారు.

## రసాభాసగా రామచంద్రపురం మున్సిపల్ సమావేశం...!చేసిన పనులకు బిల్లులే లేవు మళ్ళీ కొత్తగా పనులా?

**టెండర్ విధానంతో 15 లక్షలు మున్సిపాలిటీకి ఆదాపై హర్షం**
**ప్రజా సమస్యలపై పిర్యాదు చేసినా అధికారులకు పట్టదు**
**అజెండాలో రెండవ అంశం ఏకగ్రీవంగా తిరస్కారం**







ప్రజాభూమి,రామచంద్రపురం.

గతంలో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో చేసిన పలు వర్కులకు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని కొత్తగా వర్కులు ఎందుకని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఈ మేరకు రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశం రసాభాసగా కొనసాగింది. సమావేశంలో సుమారు 46 అంశాలు గల అజెండాతో వివిధ పనులు ,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా రెండో అంశంలో పురపాలకసంఘ పరిధిలో డ్రైన్లలో పూడుకలు తీసే నిమిత్తం 44 లక్షల 60వే రూపాయలతో 9 వర్కులు చేయడానికి సభ ఆమోదానికి రెండో అంశంగా చేర్చారు దీనిపై సభలో కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తిరస్కరించారు. గతంలో మున్సిపాలిటీ పరిధిలో డ్రైన్లలో సిల్ట్ తీయడం జరిగిందని పనులకు ఇప్పటివరకు సొమ్ములు చెల్లించలేదని,అడిగిన పనులకు స్పందన లేకపోగా కొత్తగా ఈపనులు ఎవరిని అడిగి పెట్టారని పలువురు కౌన్సిలర్లు సభలో ధ్వజమెత్తారు. అడగని పనులకు ఇష్టానుసారం వర్కులు పెడుతున్నారే తప్ప గత నాలుగు సంవత్సరాల నుండి రామచంద్రపురం బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మేజర్ బర్లీ గ్రౌండ్ కు (హిందూ ముస్లిం స్మశాన వాటిక)కనీస సౌకర్యాలు లేవని మెరుగుపరచాలని ప్రతి సమావేశంలో మొత్తుకున్నా ఇప్పటికీ ఆ విషయంలో అధికారులు స్పందించడం లేదని , అలాగే కృత్తివెంటి పేర్రాజు పంతులు గ్రౌండ్లో ఆరోగ్య రీత్యా నిత్యం వాకింగ్ చేసే వందలాదిమందికి ఉపయోగపడే ఓపెన్ ఎయిర్ జిమ్ము రిపేరు వచ్చి నిరుపయోగంగా ఉందని దాన్ని రిపేర్ చేయాలని కోరినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సమస్యలుపై అధికారులకు ఎందుకు స్పందించడం లేదని మూడో వార్డు జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసు ధ్వజమెత్తారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలో సొంతంగా వాడుకో నేందుకు జెసిబి కొనుగోలు విషయంలో 9 అంశాన్ని టెండర్ విధానంలో పిలవాలని కౌన్సిలర్లు సూచించారు. అలాగే గత సమావేశంలో నామినేటెడ్ వర్కులు తిరస్కరించడంతో ప్రస్తుతం వాటిని టెండర్ల విధానం పిలవడం కారణంగా సుమారు 15 లక్షల రూపాయలు మున్సిపాలిటీ ఆదాయం చేకూరిందని సమావేశంలో కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.25 -28 వార్డులకు సంబంధించి రామ దుర్గ సెంటర్ అపెక్స్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న డ్రైన్ కల్వర్టు పై నుంచి భారీ వెహికిల్స్ వెళ్ళడంతో కల్వర్టు కూలి పోయిందని అధికారులకు తెలియజేసిన 45 రోజులు గడుస్తున్నా ఇప్పటికే ఏ విధమైన చర్యలు చేపట్టలేదని అవార్డుల్లో ప్రజలు నిత్యం డ్రైనేజీ సమస్య ఎదుర్కొంటున్నట్లు 25 వ వార్డు కౌన్సిలర్ సభ దృష్టికి తీసుకువచ్చారు.దీంతోవాహనచోధకులు, వృద్ధులు, నిత్యం ప్రమాదాలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, హాజరయ్యారు.

## కాజులూరు కు మొదలైన కరెంటు కష్టాలు



ప్రజాభూమి, కాజులూరు.

వేసవి వస్తుందంటేనే విద్యుత్ వినియోగదారులకు ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతాదో తెలియని పరిస్థితి అలాంటి పరిస్థితి కాజులూరు మండలానికి గత రెండు రోజుల నుండి దాపరించింది. ప్రభుత్వ అధికారకంగా కరెంటు కటింగ్ లేకపోయినప్పటికీ. కాజులూరు మండల ఆర్యవటం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతుంది. ముఖ్యంగా మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గొల్లపాలెం పరిసరప్రాంల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వినియోగదారులకు కరెంటు కష్టాలు తప్పడం లేదు. సందర్భంగా ఏఈ వీరిరెడ్డిని వివరణ కోరగా టెక్నికల్ ప్రాబ్లం తో విద్యుత్ అంతరం ఏర్పడుతుందని అధికారకంగా ఏ విధమైన కటింగ్ లేదని తెలిపారు . ఇటీవల గొల్లపాలెం సబ్స్టేషన్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన ఈయన గత రెండు రోజుల నుండి తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడినా ప్రత్యేక శ్రద్ధ చూపటం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అలాగే శీల చేదువాడ తదితరు గ్రామాల్లో కూడా విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతుందని పలువురు వినియోగదారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ అధికారికంగా విద్యుత్ కటింగ్ లేకపోయినప్పటికీ ఇలాంటి తరచూ జరుగుతున్న అంతరాయాలపై ఉన్నతాధికారులు ప్రత్యేకత తీసుకుని విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని కాజులూరు మండలంలో పలు గ్రామాల చెందిన విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

## ప్రతి మహిళకు పౌష్టికాహారం తోనే ఆరోగ్యం ఉంటుంది.

### ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి




ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,

బాలలకు ఆరోగ్యకరమైన జీవన శైలి నేర్పించాలని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో గల అంగన్ వాడి సెంటర్ల నందు మంగళవారం పౌష్టిక పక్షోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కిషోర బాలికలకు పళ్ళు,కూరగాయలు తదితర ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చేయాలని సూచించారు.అలాగే గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారంలో గల తగు జాగ్రత్తలను చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ చక్రవేణి,అంగన్ వాడి వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

## అల్ మదీనా టూర్స్ అండ్ ట్రావెల్స్

### నూతన కార్యాలయం ప్రారంభోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

గత పది సంవత్స రాలుగా మక్కా యాత్ర హజ్ మరియు ఉమ్రా సేవలు అందించడంలో విశేష అనుభవం కలిగిన హాజీ భాష ఆధ్వర్యంలో నూతన కార్యాలయం స్థానిక జాంపేట్ సెంటర్లోని లైన్ మసీద్ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు హాజీ భాష మాట్లాడుతూ తనకున్న విశేష అనుభవంతో గత కొంతకాలంగా ఉభ య గోదావరి జిల్లాల పరిసర ప్రాంత ఉమ్రా యాత్రికులను అతి తక్కువ ధరల్లో యాత్రలు చేయించగలగడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.యాత్రికుల సౌలభ్యం కొరకు ఇప్పుడు నూతన ఆఫీస్ మరింత విశాలంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో యాత్ర నిర్వాహకుల వరకు అవసరమైన సర్వీస్ లో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. పాస్ పోర్ట్ సర్వీస్. తో పాటుగా ట్రావెలింగ్ టికెట్స్, హజ్ మరియు ఉమ్రా శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతాయని తెలిపారు . ఈ అవకాశాన్ని ముస్లిం సోదర సోదరీమణులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో నగర ప్రముఖులు మసీదు గురువులు రాజకీయ నాయకులు అందరూ పాల్గొన్నారు

## జిల్లాలో ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ విచారణ చేయాలి...

**బోగస్ మస్టర్ లతో అవనీతి జరుగుతుంది....**
**ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలి......**
**ఎండలు తీవ్ర దృష్ట్యా పనులు వద్ద మజ్జిగ ఇవ్వలి......**
**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు.**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలని జిల్లా లో జరుగుతున్న ఉపాధి పనులు అవనీతి పై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మంగళవారం కోరారు. ఉదయం 7 గంటల నుంచి బీకేఎం యు జిల్లా కమిటీ రూరల్ ప్రాంతం తొర్రేడు కోలమూరు, బొమ్మూరు తదితర ప్రాంతాల్లో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల వద్ద కు వెళ్లి పనుల్లో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారు కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్ లు దొంగ మస్త్ రులు వేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జనవరి 20 తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు రూ. 49 కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021 నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉపాధి హామీపనులపై విచారణ చేయాలని మన జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడం జరిగిందన్నారు. , ఇదే అదునుగా చూసుకొని జిల్లాలో 10 మండలాలలో 78గ్రామాలలో 457 పనులు 2757 మంది కూలీలు పనులు చేసినట్లు పాత పనులు వద్ద ఫోటోలు తీసి ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం వెబ్ సెట్టులో నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా మేము కొన్ని గ్రామాలలో మా సంఘం ద్వారా విచారించగా ఎక్కడ పనులు జరగలేదన్నారు . పాత పనుల వద్ద ఫోటోలు తీసి బోగస్ మాస్టర్లు వేయడం జరుగుతున్నది, అని మా దృష్టికి రావడం జరిగిందన్నారు. బోగస్ మాస్టర్లు వేసినటువంటి వారి పైన చర్యలు తీసుకొని ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు జరగకుండా ఉపాధి కూలీల పొట్ట కొట్టకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధికూలీలు పనులు చేసే చోట మౌళికవసతులైన మెడికల్ కిట్టు అందుబాటులో వుంచి ఎండ నుండి ఉ పశమనం పొందడానికి నీడ సౌకర్యం మరియు ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా అధికారులకు చూపించారు.ఇంకా ఈ కార్యక్రమలో బీకేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్, టి నాగేశ్వరావు, మరియమ్మ సురేష్ రాజు, అంజులమ్మ తదితరులు హాజరయ్యారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**న్యాయం చేయకపోతే బాధితుల తరపున పోరాడుతాం**

**సామాజిక ఉద్యమకారుడుపాటంశెట్టి**



ప్రజా భూమి కిర్లంపూడి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలు పింఛన్ అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సందర్భంగా మంచానికే పరిమితమైన ఎక్కువ శాతం మంది కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు.మంచానికే పరిమితమైన కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామస్తులు పీతల వీరవెంకట సత్యనారాయణ కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే న్యాయం జరుగుతుందని గత పది నెలలుగా ఎదురుచూస్తున్నా పింఛన్ పెంపుదల జరగకపోవడంతో తీవ్ర ఆందోళనతో తన బాధను ప్రజా సమస్యల పరిష్కార పర్యటనలో భాగంగా మేము ఆ గ్రామం తిరుగుచుండగా మాకు తెలియజేశారని, కదలలేని పరిస్థితుల్లో ఉన్న పీతల సత్యనారాయణకు న్యాయం చేయాలని స్వయంగా నేనే ఈ పది నెలల కాలంలో నాలుగు సార్లు సంబంధిత అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేసామని పాతం శెట్టి సూర్యచంద్ర తెలిపారు. అధికారులు స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు ఇతనిని తీసుకుని వెళ్లి ఇతనికి న్యాయం చేసి పింఛన్ 15 వేల రూపాయలకు పెంచాలని అధికారులకు విజ్ఞప్తి చేశామని అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే బాధితునికి అండగా న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు

ప్రజాభూమి



## కలిసి కట్టుగా పనిచేద్దాం,,, రాజంపేటలో టిడిపి జెండా ఎగరేద్దాం

**- నాయకులు కార్యకర్తల కోసం అన్ని విధాలా అండగా ఉంటాం,**

**- రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

ప్రజాభూమి ఒంటిమిట్ట:



టిడిపి పార్లమెంట్ కార్యాలయం,రాజంపేట నందుమేక వారి పల్లి, కొల్లావారి పల్లి ,మిట్టమీద పల్లె డి బి ఎన్ పల్లెకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు గుడారు సుబ్రహ్మణ్యం నాయుడు పొందూరు కొండయ్య నాయుడు ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్దకు చేరుకోగా వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు టిడిపి శ్రేణులు ఆయనను కలిసారు. అనంతరం చమర్తిని టిడిపి శ్రేణులు ముఖ్య నాయకులు ఘనంగా చమర్తిని సన్మానించారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ టీడీపీ పార్టీ లో ,నాయకులుకు సముచిత గౌరవం ఎప్పటికీ ఉంటుంది కాబట్టి పార్టీ కి వెన్నుముక లాంటివారు అని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా అందరం కలిసికట్టుగా పనిచేసే రాజంపేటలో టిడిపి జెండా ఎగర వేద్దాం అని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు టిడిపి శ్రేణులకు పులుపునిచ్చారు. ముఖ్యంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అందరం కలసి కట్టుగా పని చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ సత్తా చాటాలని,ప్రతి కార్యకర్త కు అందుబాటులో ఉంటామని,వారి సమస్యల పరిష్కా రానికి, కార్యకర్తల గౌరవానికి అండగా ఉంటామని అందరం కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాజంపేట నియోజకవర్గంలో చమర్తి ఆదేశాల మేరకు కలిసికట్టుగా పనిచేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయాలకు వన్నె తెచ్చిన నాయకురాలు పురందేశ్వరి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె



పోరాటాల దీప్తి, స్ఫూర్తి, రాజకీయాలకే వన్నె తెచ్చిన నాయకురాలు పురందేశ్వరి అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కొనియాడారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు , రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి జన్మదిన వేడుకలు స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ ఆశ్రమం లో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రుల అన్న నందమూరి తారక రామారావు గారి ముద్దుల తనయ, తన రాజకీయ చాణక్యం తో ఎన్నో పదవులు అధిరోహించి రాజకీయాలకే వన్నె తెచ్చిన నాయకురాలు పురందేశ్వరి అని అన్నారు. పార్టీ లో చేరినప్పటి నుంచి అంత్యోదయే లక్ష్యం గా పని చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా పని చేసి గడిచిన ఎన్నికలో పార్టీ ని విజయతీరాలకు చేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, రవిశంకర్, ప్రసాద్, మహేష్ ,విష్ణు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం :ఎంతోమంది వస్తుంటారు పోతూ ఉంటారు కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయిపోతుందన్నడం హాస్యాస్పదం

ప్రజాభూమి, పులివెందుల



దశాబ్దాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ పులివెందులలో కనుమరుగవుతుంది అని కొంతమంది అనడం హాస్యాస్పదంగా ఉందని పులివెందుల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎంతోమంది వస్తుంటా రు, వారి ఆటలు సాగక వెళ్తూ ఉంటారు. అంతమా త్రాన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయిపోయిందన్నడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న జరిగిన సార్వత్రే ఎన్నికల్లో పదివేలపైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్థానికేతరులు ఎవరూ లేరని పులివెందుల నియోజకవర్గానికి చెందిన వారే ఉన్నారన్నారు. మాట్లాడేటప్పుడు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది తప్ప మనం పదవులు కావాలని కోరుకుంటే వచ్చేటివి కాదని ఆయన అన్నారు. ఎవరు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారో ఎవరు చేయలేదో అధిష్టానం అన్ని గుర్తిస్తూనే ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్స్ వెళ్తూనే ఉన్నాయన్నారు. పార్టీ కోసం కష్టపడేవారుఏజెంట్గా కూర్చోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒకరు చెప్పితే మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు కష్టపడే వారిని గుర్తించి పదవులు కట్టబెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. పార్టీని వీడు వెళ్లేవారు ఏదో ఒక సాకు చూపి వెళ్లడం మామూలే అన్నారు. ఇలాంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జంకేది లేదన్నారు. అధిష్టానానికి ఎప్పుడూ ఏమి చేయాలో అన్ని తెలుసు అన్నారు. మనం చెప్తే తెలుసుకునే అంత పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లేదన్నారు. ఎవరైనా పార్టీలోకి రావచ్చు వెళ్ళవచ్చు కానీ నిందలు వేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల




వాతావరణ సంక్షోభంపై దృష్టి సారిస్తూ ప్రపంచంలో ని దేశాలన్నీ ఏప్రిల్ 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం ఆనందకరమని ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటుచేసిన సమగ్ర వ్యవసాయ పద్ధతులు మిద్దె తోటల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం, హైడ్రో ఫోనిక్స్ లాంటి అదునాతన సాంకేతికను సూచించే విధంగా వివిధ వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది లక్ష్మీపతి, లక్ష్మీ ప్రియ పాల్గొన్నారు.

## హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా ను కలిసిన కమిషనర్

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం లో రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైనషేక్. మహబూబ్ బాషా ను పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాల వాతో,పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకుడు గంగాధర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఆర్.ఐ. మధు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆనాడు ఈద్గాను కూలగొట్టినప్పుడు ఏమయ్యారు ?చంద్రబాబు హయంలో షాదీ ఖానా

**రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా**

ప్రజాభూమి, పులివెందుల



వైకాపా ముస్లిం నాయకులు మాట్లాడడం దురదృష్ట కరమని, చంద్రబాబు హాయంలో పులివెందులకు షాదీఖానా తీసుకొచ్చారని రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆయన ముస్లిం నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెం దుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడిన మాటలు అవాస్తవమని వైకాపా ముస్లిం నాయకులు అనడం దురదృష్టకరమని, 2010 సంవత్సరం లో ముస్లింలు ఈద్గా ఏర్పాటుకు 2.62 సెంట్ల భూమిని అప్పజెప్పారని, అయితే ఒక వైకాపా రౌడీషీటర్ ఆ భూమిని ఆక్రమించుకొని ఈద్గాను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ధ్వంసం చేసిన ఈద్గాను అప్పట్లో వైయస్ మనోహర్ రెడ్డి కూడా పరిశీలించారన్నారు. అయితే ఈద్గా ఏర్పాటుకు భూమిని వైఎస్ కుటుంబ సభ్యులు అప్పజెప్పలేదన్నారు. దీంతో బీటెక్ రవి ఒక సమావేశంలో ఈద్గా ఏర్పాటుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్ కుటుంబ సభ్యులు ఈద్గాను ఆక్రమించుకున్న వైకాపా రౌడీషీటర్ కు డబ్బులు ఇచ్చారేమో కానీ అసలైన భూమి యజమానులకు ఇవ్వలేదన్నారు. అలాగే ఈద్గాను కూల్చినప్పుడు ఈ ముస్లిం వైకాపా నాయకులు ఎక్కడికి పోయారు ? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు ముస్లింలు ఈద్గా ఏర్పాటు కోసం వైఎస్ ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగా రని ఆయన గుర్తు చేశారు. అలాగే చంద్రబాబు హాయంలో పులివెందులలో షాదీ ఖానాను నిర్మించారన్నారు. రంజాన్ పండుగకు చంద్రబాబు నాయుడు నిరుపేద ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ తోపాను అందించే వారన్నారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుం దన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న పుడు ఒక్కసారి అయినా ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టారా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా వైకాపా ముస్లిం నాయకులు వాస్తవాలు మాట్లా డాలని ఆయన ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు రహంతుల్లా, నాగిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మన మిత్ర వాట్సాప్ యాప్ పై ప్రజలకు అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



ప్రజలకు పలు సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన మిత్ర వాట్సప్ యాప్ పై మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాల మేరకు సచివాలయ శానిటరీ సెక్రటరీ సుగుణాకర్ పట్టణం లోని పలు ప్రాంతాల లో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర (వాట్సప్ గవర్నెన్స్) 9552300009 వాట్సాప్ నెంబర్ కు హాయ్ సందేశం పంపడం ద్వారా ప్రభుత్వ సేవలు పలు అందుతాయన్నారు. కావలసిన సేవలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. పరీక్ష ఫలితాలతో పాటు,అన్ని ప్రభుత్వ సేవలను పొందవచ్చు అన్నారు. ఏదైనా పన్ను చెల్లింపు కొరకు భద్రతతో కూడిన ఒక పేమెంట్ లింకును కూడా వాట్సాప్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. కావున మనమిత్ర వాట్సాప్ యాప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## వేంపల్లి మండల అభివృద్ధి కి కృషి చేయండి - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి మండల అభివృద్ధి పైన దృష్టి సారించాలని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ని సింహాద్రిపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలాపేక్షలపై ఇరువురు చర్చించుకున్నారు. వేంపల్లి మండలంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని బీటెక్ రవి ని కోరారు. పట్టణంలో ముఖ్యంగా తాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ముచ్చుకోన ప్రాంతంలో సాగునీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి స్థానిక సమస్యలపై అధికారులు దృష్టిని కేంద్రీకరించేలా చూడాలని బీటెక్ రవి ని కోరారు. వేంపల్లి లో గత ప్రభుత్వంలో నిలిచి పోయిన పనులను ప్రారంభించాలని కోరారు. అందుకు స్పందించిన బీటెక్ రవి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం వేంపల్లి మండలం లోని ప్రస్తుత రాజకీయాలపై ఇరువురు నేతలు చర్చించారు.

## పకృతి వ్యవసాయంతో ఆదాయం ఎక్కువ

ప్రజాభూమి, వేంపల్లె



రైతులు సాగు చేసే పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిల్లో చేపట్టితే రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు ఆదాయం పెరుగుతుందని ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో ప్రకృతి వ్యవసాయం, డిఆర్ డిఏ ఆధ్వర్యంలో ఖరీఫ్ ప్రణాళిక 2025 పై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమిని ఆరోగ్యకరంగా కాపాడు కోవచ్చు అన్నారు. పంటలు సాగు చేసే సమయంలో రైతులకు ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రైతులను గుర్తించి కెవిపి చేసి రైతులను గుర్తించాలని కోరారు. ఆర్ ఎస్ కే ఇన్చార్జ్ లు కలిసి రైతులు భూసార మట్టి పరీక్షలు చేయించుకొనేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర రావు, ఎపి సిఎన్ ఎఫ్ మాస్టర్ ట్రైనర్ ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు

### 8-5-2025 బ్రహ్మం గారి రధఉత్సవం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం





జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారిమఠం నందు మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 332 వ ఆరాధన గురుపూజా మహోత్సవములు తేది.04-05-2025 నుండి 09-05-2025 వరకు అత్యంత వైభోవంగా జరుగును. అందులో భాగముగా ముఖ్యదినములు 07-05-2025 నాడు బ్రహ్మంగారు సజీవ సమాధి వహించిన పవిత్ర సుదినము, తేది.08-05-2025 శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఎనిమిదవ తరం వంశస్తుల చేతుల మీదుగా బ్రహ్మరథోత్సవము జరుపబడును మరియు తేది.09-05-2025 మహాప్రసాద వినియోగము. ఆరాధన ఉత్సవ సమయములో ప్రతిరోజు ఉచిత అన్న ప్రసాద వితరణ మంచినీళ్లు, మజ్జిగ అందించబడును పండుగ సందర్భముగా ప్రతిరోజు హరికథలు వివిధ సాంస్కృతిక కార్యాక్రమములు నిర్వహించబడును. ఈ సందర్భముగా మఠము మరియు అనుబంధ దేవాలయము నందు ప్రత్యేక విధ్యుత్ అలంకరణ, చలువపందిర్లు, క్యూలైన్లు ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడును. మఠము నందు అన్నిరకముల డిపార్టుమెంట్ వారు సహకారముతో భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వుండే విధముగా చర్యలు తీసుకొనబడును. వివిధ ప్రదేశాలు గుర్తించి అక్కడ మాత్రమే వాహనాలు పార్కింగ్ చేసేవిధముగా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడును. మఠము ప్రాంగణము నందు పూర్తిగా ప్లాస్టిక్ నిషేదము చేయబడును. భక్తులు సౌకార్యర్థం వైద్య శిబిరాలు కూడ ఏర్పాటు చేయడము జరుగుతుంది. వివిధ శాఖల సహకారముతో ఆరాధన ఉత్సవాలు వైభవంగా జరుగుటకు చర్యలు తీసుకొనబడునని మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ పెంచలయ్య మరియు మఠం ఎనిమిదవ తరం వంశస్తులు తెలిపారు.కావున భక్తాదులందరు ఈ యొక్క పండుగ కార్యాక్రమములలో పాల్గొని శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారి ఆరాధన ఉత్సవాలు జయప్రదం చేయాలని వారు తెలిపారు.

## ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్లమధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి నివాసంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు అభిమానులు ఏర్పాటుచేసిన కేక్ ను ఆయన కట్ చేసి అందరికీ పంపిణీ వేశారు. ఈ సందర్భంగా వేశారువారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవా లని,నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. అంతకుముందు ఆయనను దుశ్శాలువాతో, పూలహారంతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

ప్రజాభూమి, వేంపల్లె



శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూలు 13 వ వార్షికోత్సవం 25-4-2025 న జరగ నుండగా ముందస్తుగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి పాఠశాలకు 22-04-2025 న విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించాలి అని ఉన్నత చదువులు చదివి గవర్నమెంటు ఉద్యోగాలు చెయ్యాలని, ఐఏఎస్, ఐపిఎస్ లాంటి ఉన్నత ఉద్యోగాలు అంది పుచ్చుకోవాలని ఆశీస్సులు అందించారు. అలాగే ఉపాధ్యాయులు చక్కగా పాఠ్యాంశాలు చక్కగా బోధించాలని దిశానిర్దేశం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పి.కేశవులు మాట్లాడుతూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నిగర్వి, వినయ శీలి, విద్యావంతులు, విధేయతకు మారుపేరు, సౌశీ ల్యానికి మారు పేరు అని ప్రశంసించారు. ఈ సమావేశానికి శ్రీ లక్ష్మీ వృషభలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ జి.వి.రమణ, డాక్టర్ సుబ్బారెడ్డి ఏమిరెడ్డి, ఎస్. సాయినాథ రెడ్డి, ఎస్.చిన్నా, వై.కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివ, చెంద్రాయుడు, పాఠశాల చైర్మన్. పి.లక్ష్మీకాంతం, డైరెక్టర్ ఫీ.చంద్రబాబు, ఉపాధ్యాయ సమూహం, శ్రేయోభిలాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర



ప్రజా భూమి మార్కాపురం

శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ రంగంలో పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు సిబ్బంది పూర్వవిద్యార్థుల సహకారంతో అందరినీసమన్వయం చేసుకుంటూ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా..తమ తమ పరిధిలోని గృహాలను సందర్శించి..విద్యార్థుల తలిదండ్రులకు పాఠశాల వసతులు. వనరులు.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం. నాణ్యమైన విద్య ఇత్యాది అంశాలను వివరించి..నమోదును పెంచాలని.. ఒక టార్గెట్ ను ఏర్పాటు చేసుకుని సదరు టార్గెట్ ను అందిపుచ్చుకొనెలా కృషి చేయాలని విద్యాసంవత్సరం లో పాఠశాలలో ప్రవేశించిన విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించేందుకు నూతనంగా ఉపాధ్యాయుల నియామకం చేబతున్న ప్రభుత్వ ప్రకటన గురించి విస్తృత ప్రచారం చేసి.నిరుద్యోగులకు చక్కటి మార్గదర్శనం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు..మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న .మే నెలలో రిటైర్మెంట్ కానున్న మార్కాపురం ఉపవిద్యాశాఖా అధికారి బి.శామ్యూల్ జాన్..మరో ముఖ్య అతిథి ఒంగోలు ఉపవిద్యాశాఖ అధికారిఎ.చంద్రమౌళీశ్వర్ ..మరియు ఏప్రిల్.. మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న ప్రధానోపాధ్యాయులు కె.కాశయ్య.. కె.తిరుపతిరెడ్డి. డి.గురుస్వామ సుబ్రహ్మణ్యం. .డి.వరలక్ష్మి తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి డివిజన్ పరిధిలోని ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# పురందరేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం భారతీయ జనతాపార్టీ అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంటు సభ్యులు,మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు అని కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మంగళవారం న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ పురందరేశ్వరి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మీకు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని,ఉన్నత పదవులు అలంకరించాలని బొంతల కృష్ణ ఆకాంక్షించారు

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. .చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ర్ రమణమ్మ శ్రీశైల దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పర్యవేక్షణలోఆలయ కార్య నిర్వహణ అధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమంనిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్ర మంలో స్వామి హుండీ ఆదాయం 25 రోజు లకు గాను 7 లక్ష ల 68 వేల 597రూపాయలు వచ్చిందని ఆలయకార్యనిర్వాహ ణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి విలేకరులసమావేశంలో తెలియ జేశారు.స్వామివారి బ్రహ్మోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కి సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాద్ ఐఏఎస్ గారికి అదేవిధంగా అన్ని శాఖల అధికారులు పట్టణ ప్రముఖులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతిఒక్కరికిపేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కమిటీ సభ్యులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం నుమంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్ఎస్ అధికారులు పి. వివేక్, ఎం.నరేందెరన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పి .వివేక్ మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ ప్రభావం మరియు మానవ జీవితంపైకలిగించే నష్టాలు గురించి వివరంగా తెలియజేశారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం భూమి సంరక్షణ కోసంసాంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి మెరుగుపరచవచ్చని హితవు పలికారు.అనంతరం నరేందెరన్ మాట్లాడుతూవిద్యుత్ వినియోగాన్ని తగ్గించి,సమర్థవంతముగా వినియోగించాలి,అనే విషయంపైదృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రస్తుత కాలంలోజీవ ఇంధన వనరులను ప్రకృతి సిద్ధంగా మార్చి ఉపయోగిస్తే మార్గాలపైస్పష్టత నిచ్చారు.ఈ సందర్భంగా "సస్టైనబుల్ కుకింగ్ ఛాలెంజ్ ,నేచురల్ డైస్ తోపెయింటింగ్,జీరో వేస్ట్ ఇన్నోవేషన్ కాంటెస్ట్,క్రాఫ్టింగ్ నేచురల్ పెర్ఫ్యూమ్స్,' 'వంటి అనేక అంశాలతో కార్యక్రమాలు నిర్వహించబడాయి.విద్యార్థులుఈ కార్యక్రమంలోపాల్గొని బహుమతులనుముఖ్య అతిథులు మరియు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ టి. గిరిధర్ కృష్ణ తోకలిసి అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కే. కరుణాకరన్,రిజిస్ట్రార్ డాక్టర్ కే .సారధి,పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడింది.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని సన్మానించిన నాదెండ్ల గోపి

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండల వైసిపి ప్రధాన కార్యదర్శిగా నాదెండ్ల గోపి బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం చంద్రగిరి నియోజక వర్గ వైసిపి ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీకి చేసిన సేవను గుర్తించి నాపై నమ్మకంతో రామచంద్రపురం మండల వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించినందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మండలంలో అందరిని కలుపుకొని పోయి వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్రవిద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొండవాడ గ్రామపంచాయతీలో "మహిళలతోముఖాముఖి" ముఖ్య అతిథిగా పాల్గొన్న పులివర్తిసుధా రెడ్డి...

## "మహిళల అభివృద్దే లక్ష్యం"గా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది..

ప్రజా భూమి,చంద్రగిరి





మండలంలోని తొండవాడ గ్రామపంచాయతీలో మంగళవారం ఉదయం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. తొండవాడ గ్రామానికి విచ్చేసిన సుధా రెడ్డికి పంచాయతీలోని కూటమి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలోని మహాగణపతి స్వామికి, గ్రామ దేవత సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం,అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతోందని, పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు ఉన్న దొంగ ఓట్లను తొలగించేందుకు కార్యకర్తలు ఒక యుద్ధమే చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. వారి సేవలను అభినందిస్తూ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తెలివైన మంచి నిర్ణయం తీసుకున్నారు. ఉచితాలకు లొంగకుండా అభివృద్ధిని కోరుకున్నారు. మహిళల నిర్ణయమే తుది నిర్ణయం అని మహిళల మద్దతుతోనే పులివర్తి నాని ఘన విజయం సాధించారు. మమ్మల్ని ఆదరించినందుకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకించి మహిళలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. గత ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ రూ.1000 పెంచుతామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల పాటు కొద్ది కొద్దిగా పెంచుకుంటూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా రూ.1000 పెన్షన్ పెంపు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి దీనిని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఉచిత గ్యాస్ కు సంబంధించి బ్యాంకులో ఆధార్ లింక్ అయి ఉండాలి. గ్యాస్ కనెక్షన్ వారి దగ్గర ఆధార్, అకౌంట్ రెండు గ్యాస్ కనెక్షన్ కు లింక్ అయి ఉండాలి. ఎవరికైనా ఉచిత గ్యాస్ డబ్బులు పడకపోతే వీటిని చెక్ చేసుకోవాలని సూచించారు. గత ఐదు ఏళ్లుగా వాయిదా పడిన చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ నిర్మాణాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని బాధ్యతలు చేపట్టిన వెంటనే భూమిపూజ చేసి, ఆధునిక ప్రణాళికతో వేగంగా ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం "శక్తి యాప్" తీసుకొచ్చినట్లు డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని కోరారు.నియోజకవర్గంలోని పంచాయతీలను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం ముందుగా మహిళల ఆర్థికంగా ఎదుగుదలకు పెద్దపీట వేస్తుందని ఆమె పేర్కొన్నారు. మమ్మల్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి మరోసారి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మనీ యాదవ్ మేనల్లుడు తన్విక్ యాదవ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు."నాని అంకుల్ గెలిస్తే సైకిల్ కొని ఇస్తాను అని మామ చెప్పారు. కానీ ఇప్పటికీ ఇవ్వలేదు" అని తన్విక్ చెప్పడంతో పులివర్తి సుధా రెడ్డి వెంటనే స్పందించి... "నువ్వు బాధపడకూడదు బాబు, నేను నీకు సైకిల్ తీసి ఇస్తాను" అని హామీ ఇచ్చి, అక్కడికక్కడే సైకిల్ కొనివ్వడంతో... సైకిల్పై ఎక్కిన తన్విక్ ఆనందంలో మునిగి పోయాడు. "ఇప్పుడు సంతోషంగా ఉందా నాన్న...?" అని అడిగిన సుధా రెడ్డి తన్విక్ చిరునవ్వుతోస్పందించాడుఈ చిన్నారి ఆనందం చూసిన ఆమె ముఖంలో సంతృప్తి కనిపించింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాలం జగన్మోహన్ నాయుడు, బిసి మండల పార్టీ అధ్యక్షుడు మనీ యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మనోజ్ రెడ్డి ఎం గోపాల్ రెడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్, రఘు యాదవ్, పి లోకయ్య ఆచారి, కోటీశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,డి సుదర్శన్ అయ్యప్ప, బాల కిషోర్, శేఖర్, వావిలూరు రాఘవ, మహిళా కార్యకర్తలు తపసి వరలక్ష్మి, ఎం అమరావతి, పులికంటి తేజవతి, సుకన్య, ఉష, కే భువనేశ్వరి, కే రాజేశ్వరి కూటమి పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణానికి సిద్దమా..!ఆర్ సి పురం టిడిపి నాయకులు

ప్రజాభూమి,రామచంద్రాపురం




చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని పై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో డూప్లికేట్ బిల్లులతో గ్రావెల్ దోచుకుంది మీరు కాదా అని పేర్కొన్నారు. నెనూరు వద్ద మట్టి మాఫియా పాల్పడినప్పుడు ఆ చెరువు తూములు కూడా ధ్వంసం చేసి మట్టిని తలలించి అమ్ముకునింది మీరే కాదా అని గుర్తు చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే పులివర్తి నాని పై అభండాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటివి మరలా పునరావతమైతే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ చంద్ర నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సి. రామాపురం గ్రాముల ఎక్కదాకుల సర్వేనెంబర్ 95 లో సుమారు 18 ఎకరాలు రైతుల భూమిని లాక్కుంది మీరు కాదా అని ఎద్దేవా చేశారు. భూమి ఇసుక మట్టి మాఫియా కు మారుపేరుగా నిలిచింది మీ కుటుంబమే అందుకు తగిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయని చెప్పారు. కాణిపాకం లో ప్రమాణానికి మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమేనని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్ ,ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, తాటి రెడ్డి వెంకటేష్ రెడ్డి, ముద్దుకృష్ణారెడ్డి, బండారు ధనంజయలు, మోహన్ రెడ్డి, బాల ప్రసాద్ పాల్గొన్నారు.

# క్లాస్ రూమ్ ట్రాన్సాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా తిరుమల ఉపాధ్యాయుడు చేసిన విశేష కృషి

## ఏలేశ్వరం మండలాధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు కి సన్మానం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు క్లాసు రూమ్ ట్రాన్స్ సాక్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళవారం ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి ఆధ్వర్యంలో అంగన్వాడీ నుండి ఒకటవ తరగతి లోకి వచ్చే చిన్నారులను కరచాలనం చేస్తూ ఆహ్వానిస్తూ, స్వీట్లు పంచి పాఠశాలలోకి చేర్చుకోవడం జరిగింది. అలాగే ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఎక్కువ మంది పిల్లలను చేర్చు కోవడంలో వినూత్నంగా వెల్కమ్ ఫ్రేమ్ చేసిన పాఠశాల ఉపాధ్యాయులు తూమురౌతు. శ్రీనివాసరావు మాస్టారు ని ఏలేశ్వరం మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి ) స్థానిక ప్రజాప్రతినిధులు తిరుమాలి ఎంపీటీసీ సభ్యులు పసల సూరిబాబు సర్పంచ్ సూతి కృష్ణ ప్రసాద్ , మండల టీడీపీ అధ్యక్షులు సూతి బూరయ్య గ్రామ ఉప సర్పంచ్ తోట శివరామకృష్ణ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కానూరి బ్రహ్మానందం,యువ నాయకులు కోరుకొండ నూకరాజు , పాఠశాల విద్యాకమిటి చైర్మన ఏనుగు. పాపారావు మరియు మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ ,మండల విద్యాశాఖ అధికారి బి. అబ్బాయి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉష సచివాలయ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బాబురావు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి ) మాస్టార్ ని సన్మానించడం తోపాటు ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అందర్నీ అభినందించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం అనేక నిర్మాణాత్మక కార్యక్రమాలు ప్రవేశపెట్టిన నేపథ్యంలో అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలల మనుగడను కాపాడుటలో తమ వంతు కృషి చేయాలనీ ఎంపీపీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న మాంసంతో దుకాణ దారులు....

## నిల్వఉంచిన మాంసం విక్రయిస్తున్న లైసెన్స్ దారులు వినియోగదారుల ఫిర్యాదుపై స్పందించిన జగపతి నగరం గ్రామ పంచాయితీ అధికారులు

ప్రజాభూమి కిర్లంపూడి





నిల్వ ఉంచిన మాంసం విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయితీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు అన్నారు. జగపతినగరంలో మొగ్గ సింహాచలం అనే లైసెన్స్ ఉన్న మాంసం దుకాణంలో రొట్టా ఏసుబాబు అనే విక్రయ దారుడు నిల్వ ఉంచిన మాంసాన్ని అమ్ముతున్నాడనే దాస్యం ప్రభాకర్ ఫిర్యాదుతో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు,పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టారు.మార్కెట్లో మాంసానికి ఉన్న డిమాండ్ కారణంగా వ్యాపారులు గతంలో అమ్ముడుపోని మాంసాన్ని నిల్వ చేసి రెండు మూడు రోజుల తర్వాత కూడా ప్రజలకు విక్రయిస్తున్నారు.అయితే మాంసాన్ని తనిఖీ ముద్ర వేసే అధికారుల కళ్లుగప్పి అక్రమ వ్యాపారులు కల్తీ మాంసాన్ని విక్రయిస్తున్నారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ కొనుగోలుదారుడు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు మాంసం దుకాణంలో తనిఖీలు చేపట్టగా నిల్వ ఉంచిన మేక మాంసాన్ని అమ్ముతున్నట్లు నిర్ధారణ కావడంతో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ఆదేశాలతో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ట్టికొని మాంసం దుకాణం లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.మాంసం నుండి భరించలేని దుర్వాసన వెదజల్లడంతో సుమారు 5 కేజీల మాంసాన్ని స్వాధీనం చేసుకుని పూడ్చి పెట్టినట్లు ఆయన తెలిపారు.కుళ్లిన మాంసాన్ని తింటే ఆరోగ్యం చెడిపోతుందని,నిశితంగా పరిశీలించి కుళ్లింది కాదని నిర్ధారించు కున్నాకే కొనుగోలు చేయాలని సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి టౌన్ ప్రెసిడెంట్ మద్దాల మణికంఠ స్వామి,వార్డు మెంబెర్లు కురుమళ్ళ చిన్ని,పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677